06 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 186 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## అభివృద్ధి గురించి అడిగితే

- నీకు అక్కసు ఎందుకు మీ అక్రమాల బాగోతం అందరికీ తెలుసు
- ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసింది నువ్వు కదా
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

అభివృద్ధి కోసం కలిస్తే తప్పేంటి అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిస్తే



## రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా

# ఢిల్లీ వెళతా



### నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు
- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదిరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

### ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా

నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత

నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది

నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

**వరంగల్,డిసెంబర్5 వెలుతురు:**

ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు

### పోటీపరీక్షలకు సిద్ధం కండి

త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం

రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- జూన్ నాటికి మరో రెండు లక్షల గృహప్రవేశాలు
- ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- లంచమడిగిన 9మంది పంచాయితీ కార్యదర్శులపై వేటు
- ఓఆర్ఆర్ చుట్టూ మధ్యతరగతి ప్రజలకు ఇండ్ల నిర్మాణం
- త్వరలో అర్బన్ హౌసింగ్ పాలసీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇప్పటివరకు దాదాపు నాలుగు లక్షల ఇండ్లను మంజూరు చేశామని మూడు లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

## వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

### గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**

ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷-ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను

## దేవాలయాల డబ్బు సహకార బ్యాంకుల కోసమా

- డిపాజిట్లను వెంటనే వాపస్ చేయాలన్న సుప్రీం
- కేరళ ఆలయ కేసులో ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్5 వెలుతురు:**

ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగించరాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్5 వెలుతురు:**



సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం

# భారత్,రష్యాల శాంతిమార్గం

భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే

దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌ల విభేదాల పరిష్కారం

పుతిన్‌తో భేటీలో ప్రధాని మోదీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్5 వెలుతురు:**

శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు.




భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర



### భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోదీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోదీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

- ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం
- సర్వీసుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు




**న్యూఢిల్లీ,డిసెంబర్5 వెలుతురు:**

ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో

## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ

చదువుకు మీడియం అడ్డంకి కాదు

చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్

**పల్నాడు,డిసెంబర్5 వెలుతురు:**

గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం







కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం

## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

- షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం
- జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం
- లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- భామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు



**పార్వతీపురం,డిసెంబర్5 వెలుతురు:**

చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను

## దేవాలయాల డబ్బు సహకార బ్యాంకుల కోసమా

తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో-ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా.. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలను కుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముందని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. దేవుడి డబ్బును తిరిగి చెల్లించడానికి సమయం పొడిగించాలని కోరుతూ మాత్రమే కో-ఆపరేటివ్ బ్యాంకులు హైకోర్టును ఆశ్రయించడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ బ్యాంకుల పిటిషన్లను విచారించడానికి మాత్రం నిరాకరించింది. తిరునెల్లి దేవస్థానం ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన ఐదు సహకార బ్యాంకులు గడువు ముగిసినా, తిరిగి చెల్లించాలని పదేపదే అడిగినా.. డబ్బు ఇవ్వడానికి నిరాకరించాయి. దీంతో దేవస్థానం హైకోర్టును ఆశ్రయించింది. విచారణ తర్వాత రెండు నెలల్లోగా దేవస్థానం డిపాజిట్ మొత్తాన్ని తిరిగివ్వాలని బ్యాంకులను హైకోర్టు ఆదేశించింది.

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ్÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷-జ్గ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ్గ÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

## వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్మూకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలిన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్?ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్?సలహాలు సూచనలతో పాటు.. అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒమర్ అబ్దుల్లాకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి, స్వయంగా ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని కానీ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నానని చెప్పారు.



## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి లక్ష ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేస్తామని ఆతర్వాత జూన్ నాటికి మరో రెండు లక్షల గృహ ప్రవేశాలు జరుగుతాయని మంత్రిగారు ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో హౌసింగ్ శాఖలో రెండేళ్ల ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని జిహెచ్ఎంసీతో సహా అన్ని పట్టణాలు, నగరాల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరుకు ప్రణాళిక సిద్ధమైంది. జి ప్లస్ త్రీ పద్ధతిలో నిర్మించే గృహాల కోసం అతి కొద్ది రోజుల్లో పాలసీని ప్రకటించబోతున్నాం రాష్ట్రంలో మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వానికి లాభ నష్టాలు లేకుండా సరసమైన ధరకు ఇండ్లను నిర్మించి అఫర్డబుల్ హౌసింగ్ పాలసీకి త్వరలో రూపకల్పన చేయబోతున్నాం. దీనికోసం ఓఆర్ఆర్ చుట్టూ నాలుగు స్థలాలను గుర్తించాం. ఒక్కో చోట 8 నుంచి 10 వేల ఇండ్లు నిర్మించే ప్రతిపాదన ఉంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై గ్లోబెల్ సమ్మిట్‌లో కూడా చర్చిస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో గతంలో నిర్మించిన ఇండ్లు శిధిలమవుతున్న వాటిని తొలగించి హైరైజ్ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నాం. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 2 బిహెచ్ కే ఇండ్ల నిర్మాణాన్ని 700 కోట్ల రూపాయిలతో పూర్తి చేశాం , 200 కోట్ల రూపాయిలతో ఆయా కాలనీకు మౌళిక వసతులు కల్పించాం. హౌసింగ్ బోర్డు పరిధిలో లీజుకు తీసుకున్న లేదా కబ్జా అయిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇప్పటికే వెయ్యి ఎకరాల భూమికి ప్రహారీగోడలు నిర్మించాం. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను పూర్తిగా రద్దు చేసిందని, పేదలకు పక్కా ఇండ్లు నిర్మించాలన్న ఆలోచనతో తిరిగి గృహ నిర్మాణ శాఖను పునరుద్దరించాం. దీనికోసం 394 మంది డీఈఈలను వెనక్కి రప్పించామని 800 మంది ఏఈలను కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకున్నాం వివిధ శాఖల నుంచి 152 మందిని, రెవెన్యూ శాఖ నుంచి 32 మందిని డిప్యూటేషన్‌పై తీసుకున్నాం. పూర్తి స్థాయిలో గృహనిర్మాణ శాఖను రూపొందించి ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తున్నాం. ఇందిరమ్మ ఇండ్ల పథకం అవినీతి రహితంగా సాగాలని భావించి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా 24 గంటల్లోగా చర్యలు తీసుకుంటున్నాం, లంచమడిగిన 9 మంది పంచాయితీరాజ్ కార్యదర్శులను సస్పెండ్ చేశాం. మరో ఇద్దరిని సర్వీసు నుంచి తొలగించడం జరిగింది. గృహ జ్యోతి పథకంతో పాటు గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలోనే వదిలేసిన సుమారు 15 వేల మందికి కొత్త పథకం వర్తించేలా క్యాబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మూడవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించే అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే జీ ప్లస్ 4 పద్దతిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే విధంగా త్వరలో ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ పాలసీని ప్రకటించబోతున్నాం.

## భారత్,రష్యాల శాంతిమార్గం

లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళు లర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

## భారత్‌తో బంధం మరింత బలోపేతం

టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్దాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

## అభివృద్ధి గురించి అడిగితే

తప్పేంటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేని జోగ్రామన్న అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు పదేళ్లు అధికారంలో ఉండి ఆయన చేయలేని ఒక్కటొక్కటిగా పూర్తవుతుంటే ఓర్వలేక కల్లమంటతో మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు అదిలాబాద్ జిల్లాకు ఎయిర్పోర్ట్ తేవడం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ముఖ్యమంత్రిని కలిసి కోరితే దాన్ని అక్రమ సంబంధం అనడం ఎంతవరకు సమంజసం ఆయనకే తెలియాలి అధికారంలో ఉండి అభివృద్ధి చేయకుండా కేవలం కమిషన్లు దండుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడిన నువ్వు మాట్లాడడం ఆశ్చర్యం వేస్తుందని అన్నారు కేంద్రం మంజూరు చేసిన యూనివర్సిటీ పత్తి పండించే ఆదిలాబాద్ కు టెక్స్టైల్స్ పరిశ్రమ పక్క జిల్లాలకు తరలిపోతుంటే అధికారంలో ఉండి కూడా నువ్వు చేసింది ఏమిటి అదిలాబాద్ ఎమ్మెల్యే జోకర్ బ్రోకర్ అయి అక్రమ సంబంధాలు పెట్టుకున్నాడా అని మాట్లాడుతున్నావ్ అక్రమ సంబంధాల గురించి నువ్వు మాట్లాడడం విడ్డూరంగా ఉంది నీ బ్రోకరిజం అక్రమ సంబంధాలతో నువ్వు పడ్డ బాధలను నీకు గుర్తు చేయాలా అని అన్నారు అధికారిక హోదాలో అదిలాబాద్ కు వచ్చిన ముఖ్యమంత్రిని కలిసి నియోజవర్గ సమస్యలను ప్రజల సమక్షంలో వివరించి వాటి కోసం నిధులు మంజూరు చేయాలని కోరితే జీర్ణించుకోలేని జోగు రామన్న అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు 30 ఏళ్లుగా మూతపడ్డ సిమెంట్ పరిశ్రమను తెరిపించాలని ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖ మంత్రి ఎమ్మెల్యే కలిసి అమ్ముతున్నారని అబద్ధపు ప్రచారం చేశావు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన నువ్వు దిగజారి మాట్లాడితే నేను కూడా దిగజారి మాట్లాడితే నువ్వు ముఖం ఎక్కడ పెట్టుకుంటావు అని అన్నారు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజల అవకాశం ఇచ్చారు మంత్రి అయినవ్ ఎన్నడన్న శాసనసభల ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇవి కావాలని అడిగావా అదిలాబాదుకు వస్తే ఎమ్మెల్యే హోదాలో ప్రజల సమక్షంలోనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కోరితే అక్రమ సంబంధం ఎలా అవుతుందో జోగు రామన్న చెప్పాలని ఆయన అన్నారు.. కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘుపతి జోగురవి దినేష్ మటోలియా భరత్. ధోని జ్యోతి. రాకేష్ కృష్ణ. భీమ్సేన్ రెడ్డి. మోహన్ అగర్వాల్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

చేశారు.ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంధాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికీ పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో




పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణద్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

వెలుతురు

# కేటీఆర్ ది విషపూరితమైన ఆలోచన

- ఎల్‌బి నగర్‌లో సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా?
- అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్




**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

హిల్ట్ పాలసీపై బి.ఆర్. ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ఆరోపణలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బిఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా?గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు, హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా?ఓఆర్ ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌బి నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పివి రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. అక్కడ కెమికల్ ఫ్యాక్టరీ తోటి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బిఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారు. ఐడిపిఎల్ లో కూడా ఇదే విధంగా చేశారు. కేటీఆర్ కడుపునిండా విషమేఉంది. విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుంది. కేటీఆర్ ది కడుపుమంట. విషపూరితమైన ఆలోచన. హిల్ట్ పాలసీపై బిజేపీ , బిఆర్ఎస్‌ది ఒకే డ్రామా. స్క్రిప్ట్ రాసేది ఒకరు. డెలివరీ చేసేది మరొకరు.

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ






**హైదరాబాద్,డిసెంబర్5 వెలుతురు:**

హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ÷ల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# ఏఐ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం

- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కృత్రిమ మేథకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయడానికి తెలంగాణా ప్రభుత్వం శుక్రవారం నాడు కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్) మొట్టమొదటిది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా మంత్రి జూలియన్ హిల్ తో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల బాబు ఎంఓయు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను నెలకొల్పనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. డీకిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్ స్టిట్యూట్ ఈ ఎక్సెలెన్స్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని ఆయన వివరించారు. కాలేజిల నుంచి అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్




ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన, నైపుణ్య శిక్షణ అందజేయడానికి ఈ సెంటర్ ఎక్స్ లెన్స్ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణా ముఖ ద్వారం కానుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ద"రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్భంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించాం. తెలంగాణాలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉంది. దీనికి ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ సేవలు మరింత ఉపయోగపడతాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులకు తమ దేశంలో ఉన్నత స్థాయి నైపుణ్యాల్లో శిక్షణ అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించింది". ఎంఓయు కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు ఐ. సాయిక్రిష్ణ, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాండర్ కాక్, నథానియెల్ వెబ్,



స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం నిలిచేలా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ

- సమ్మిట్ లో AV ల ద్వారా ప్రదర్శంచాల్సిన అంశాలపై అధికారుకు దిశానిర్ధేశం చేసిన మంత్రి తుమ్మల
- FPO లను Food delivery కంపెనీలతో అనుసంధానం చేసే ప్రక్రియను పరిశీలించాలి
- తెలంగాణ వ్యవసాయరంగ ఉజ్వల భవిష్యత్తు ప్రతిభింబించేలా AV రూప కల్పన చేయాలి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "Telangana Rising Global Summit - 2025" ప్రధాన లక్ష్యం రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం అని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ , టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుమారు 200 బిలియన్ డాలర్ల వద్ద ఉందని, వచ్చే రెండు దశాబ్దాల్లో తెలంగాణను 15 రెట్లు పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చే మహాదృక్పథానికి ఈ గ్లోబల్ సమిట్ ప్రధాన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల సమ్మిట్ లో ప్రదర్శించాల్సిన AVల కంటెంట్ పై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. తెలంగాణ వ్యవసాయరంగం యొక్క అభివృద్ధి సామార్థ్యాలు, విదేశీ పెట్టుబడి అవకాశాలు, భవిష్యత్ విజన్ స్పష్టంగా ప్రతిబింబించేలా AV లను రూపొందించాలని అన్నారు. వ్యవసాయ రంగమే రాష్ట్ర ఆర్థిక లక్ష్య సాధనలో అత్యంత కీలక



పాత్ర పోషించబోతోందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ జనాభాలో 66 శాతం మందికి ఉపాధి అందించే వ్యవసాయం రాష్ట్ర GSVAలో 17 శాతం వరకు వాటా కలిగి ఉందని, అందువల్ల తెలంగాణ ఆర్థిక వృద్ధిలో వ్యవసాయ అభివృద్ధి కేంద్రబిందువుగా ఉంటుందని పేర్కొన్నారు. రైతు ఆదాయం పెరగడం, ఉత్పాదకత పెరుగుదల, విలువ ఆధారిత వ్యవసాయం విస్తరణ, ఎగుమతుల పెంపు ఇవన్నీ 3 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని సాధించడానికి అత్యంత కీలక అంశాలు అని మంత్రి తుమ్మల అధికారులకు వివరించారు. IoT ఆధారిత సూక్ష్మ నీటిపారుదల, నేల ఆరోగ్య నిర్వహణ, అగ్రిటెక్ పరిశోధన, TARCC, గ్లోబల్ సీడ్ లీడర్‌షిప్, హార్టికల్చర్ మెగా క్లస్టర్లు, ఆయిల్ పామ్ విస్తరణ, ఫార్మ్ టూరిజం, FPO లను ఫుడ్ డెలివరీ కంపెనీలతో అనుసంధానం చేయడం, పాల, మాంసం, మత్స్య రంగాల పెంపు, అధునాతన అగ్రి లాజిస్టిక్స్ వంటి కార్యక్రమాలు తెలంగాణ వ్యవసాయాన్ని గ్లోబల్ ప్రమాణాలకు తీసుకెళ్తాయని ఆయన పేర్కొన్నారు. ఇవి రైతుల ఆదాయాలను గణనీయంగా పెంచడమే కాకుండా, వేల కోట్ల రూపాయల విలువైన అగ్రి - ఎగుమతులకు మార్గం సుగమం చేయనున్నాయని తెలిపారు. విజన్ 2047 డాక్యుమెంట్ తెలంగాణ వ్యవసాయ రంగానికి ఒక దిశ నిర్ధేశిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని మంత్రి పునరుద్ఘాటించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంట నష్టపరిహారం, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు భవిష్యత్తు వృద్ధికి బలమైన పునాది వేసిందన్నారు. ఇకపై సాంకేతికత - ఆధారిత, డేటా - ఆధారిత, మార్కెట్ - ఆధారిత వ్యవసాయ మోడల్‌ద్వారా రైతులను మరింత సాధికారులను చేయడం ప్రభుత్వం యొక్క సంకల్పమని స్పష్టం చేశారు. "వ్యవసాయ రంగం బలపడితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతు శ్రమే రాష్ట్ర అభివృద్ధికి మూలం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే మహా లక్ష్యంలో, వ్యవసాయం అత్యంత ముఖ్యమైన ప్రేరణాశక్తి అవుతుంది" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ గ్లోబల్ సమిట్ ద్వారా తెలంగాణ, వ్యవసాయం - సాంకేతికత - పెట్టుబడుల నూతన అధ్యాయాన్ని ప్రారంభించబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, అగ్రికల్చర్ యూనివర్సిటీ విసి జానయ్య, హార్టికల్చర్ యూనివర్సిటీ విసి రాజిరెడ్డి, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, హాక ఎండి చంద్రశేఖర్ రెడ్డి మరియు మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి గారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రెండేళ్ల పాలన - ప్రజా పాలనా విజయోత్సవాలు కాదు - ప్రజా వంచనోత్సవాలు

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**

కాంగ్రెస్ ఇచ్చిన హామీలెప్పుడు అమలవుతాయా అని రైతులు, రైతు కూలీలు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పెన్షనుదారుల వంటి వర్గాలన్నీ రెండేళ్లుగా ఆశగా చూస్తుంటే, హామీలను అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలంటూ రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి. ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుకూలురను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు.

**కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏం సాధించిందని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు.**

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టినందుకు విజయోత్సవాలా ... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువెల్లా దగా చేసిన కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు చేసుకునే అర్హత లేదు. ప్రజలను వంచించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుగా క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అలవికాని హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి మోసం చేసినందుకు విజయోత్సవాలా ..

**ఎందుకు విజయోత్సవాలు ... ఏమి ఒరగబెట్టారని, ఏం పొడిచారని విజయోత్సవాలు**

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జడ్ పిటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి. అపుడు నమ్మించి మోసం చేసిన కాంగ్రెసును జనం ఓడించి బొందపెట్టడం ఖాయం

**అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తంలో ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని వాగ్ధానాలు అమలు చేసారో ప్రజలకు వివరించే దమ్ముందా ముఖ్యమంత్రికి..**

రెండేళ్ల పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే హామీల అమలుపై శాఖల



వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి. మంత్రులంతా తమ శాఖల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేసినవెన్ని అనే అంశాలపై ప్రజలకు శ్వేతప్రతాల రూపంలో వివరణ ఇవ్వాలి...

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు మాటిచ్చి ఎన్నికల్లో గెలిచి, పదవులు పొందాకా ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసినందుకా

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు ..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం అభయ హస్తం ఫైలు పైనే చేశారు. క్యాబినెట్ తొలి భేటీలో కూడా అభయహస్తం ఆరు గ్యారంటీల కార్డుకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించి, దానికి చట్టబద్దత కల్పించకుండా అటకెక్కించి తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకా

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు ...**

తెలంగాణలో మార్పు తమతోనే సాధ్యమన్న కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ రంగంలోనూ మార్పు సాధించకుండా మరింత దిగజార్చుతూ ... రాష్ట్రం పరిస్థితిని పేనం నుంచి పొయ్యిలో పడిన విధంగా మార్చినందుకా ...

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు ...**

బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాల్లో జరిగిన అవినీతిని వెలికితీసి కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులను దోషులుగా నిలబెడుతామని, వారు దోచుకున్న అవినీతిని కక్కిస్తామని చెప్పి ... అవేమి చేయకుండా వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని సగం సొమ్మును కొట్టేసినందుకా..

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు**

కాళేశ్వరం, మిషన్ భగీరథ స్కాములే కాకుండా, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్, ధరణి అక్రమాలపై ఇప్పటి వరకు గత ప్రభుత్వ పెద్దలపై ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా బీఆర్ఎస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నందుకా..

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు**

కాంగ్రెసు రెండేళ్ల పాలనలో సిఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన కోటరి, మంత్రులు కొందరు కాంగ్రెస్ నేతలు అవినీతికి పాల్పడుతూ వేల కోట్లు వెనకేసుకుంటున్నందుకా..

**ఎందుకు ప్రజా విజయోత్సవాలు**

హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూములను కొల్లగొట్టె లంకెబిందెలు దొరికినందుకా హిల్ట్ పాలసీ జీవో-27 బయటకు ఎలా వచ్చిందని ఎంక్వయిరీ నిర్వహించడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి. తమది ప్రజా ప్రభుత్వం - పారదర్శక పాలన అంటున్న సీఎం రేవంత్ రెడ్డి పబ్లిక్ డొమానులో పెట్టాల్సిన జీవో-27 బయటకు ఎలా వెళ్లిందని విచారణ జరిపించడం దారుణం ... ఆ జీవో బయటకు రాకుండా ఉంటే గుట్టుచప్పుడు కాకుండా రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల స్కామ్ కు పాల్పడుదామనుకున్నారు.

హిల్ట్ పాలసీ మాదిరిగా ఇంకా భూములను కొల్లగొట్టేలా ఉన్న జీవోలన్నింటినీ పబ్లిక్ డొమెనులో పెట్టాలి. ఇప్పటి వరకు ప్రభుత్వం శాఖల వారీగా జారీ చేసిన జీవోలన్నింటినీ పబ్లిక్ డొమైనులో పెట్టాలి.

సిఎం రేవంత్ రెడ్డి నీకు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ వంటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై రైతుల దగ్గరకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అన్నావు, నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి అని ఇచ్చిన హామీలపై నిరుద్యోగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

వృద్ధులకు నెలకు ఇచ్చే పెన్షను మొత్తాన్ని రెండు వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామన్నారు. దివ్యాంగులకు ఇచ్చే నాలుగు వేలపెన్షను మొత్తాన్ని ఆరు వేలకు పెంచాతమన్నారు. ఈ హామీలపై వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా ...

మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం ... అలాగే కాలేజీలకు వెళ్లే యువతలకు ఇస్తామన్న స్కూటీలపై, వివాహం చేసుకునే ఆడపడుచులకు కళ్యాణమస్తు పథకం కింద లక్షరూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలపై అక్కచెల్లల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా ...

వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామన్న హామీపై కూలీల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు 3,500 ఇండ్ల చొప్పున ఈ ఏడాది నాలుగున్నర లక్షల గృహాలను నిర్మిస్తామని ఇచ్చిన హామీపై ఇండ్లు లేని పేదల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషనుపై రైతుల వద్దకు, యూత్ డిక్లరేషన్ పై యువకుల వద్దకు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషనుపై దళితులు, గిరిజనుల వద్దకు, బీసీ డిక్లరేషన్ పై బీసీ సోదరుల వద్దకు వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు అలవికానీ హామీలు. ఆచరణ సాధ్యం కాని హామీలు, బూటకపు హామీలు 420 ఇచ్చారే ... వాటిపై ప్రజల్లోకి వెళ్లి ప్రజా విజయోత్సవాలు నిర్వహించే దమ్ముందా

సిఎం రేవంత్ రెడ్డి నీ రెండేళ్ల పాలనకు నిర్వహించాల్సింది ప్రజా విజయోత్సవాలు కాదు ... ప్రజా వంచనోత్సవాలు ... ప్రజా దగా ఉత్సవాలు

ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు హామీలను ఎగ్గొట్టినందుకు ఆయన పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి

రెండేళ్ల పాలనలోనే వేల కోట్ల అవినీతికి పాల్పడినందుకు గాను పేద రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నందుకు గాను రేవంత్ రెడ్డిని ఇక నుంచి రాబందు రెడ్డి అని పిలవాలి.

తక్షణమే ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను రద్దు చేయాలి. ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.

# సంపాదకీయం.. ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !




సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్స్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్దాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్దాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫియాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగించాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,డిసెంబర్5( వెలుతురు):**

మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్‌పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29, 930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై రూ.4,000 తగ్గి రూ.1,87, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో మాత్రం రూ.1,96,000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి రూ.1,87,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## బాలయ అభిమానులకు నిరాశ

**- అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ**

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**

బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు. ఈ సమయంలో మీ మద్దతు మాకు చాలా అవసరం. అతి త్వరలో సానుకూల నిర్ణయంతో మీ ముందుకు వస్తాం అని నిర్మాణ సంస్థ పేర్కొంది.

## శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

**- ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత**

**- సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు**



**కొలంబో, డిసెంబర్5 (వెలుతురు):**

దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

## ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

**- రెపోరేటును మరో 25 బేసిస్ పాట్లు తగ్గింపు**

**- తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు**

**ముంబై,డిసెంబర్5( వెలుతురు):**




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది. రూ.25 లక్షలు హోమ్ లోన్ 15 ఏళ్ల కాల పరిమితితో తీసుకున్నట్టయితే గతంలో 8.5 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ కట్టాల్సి ఉండేది. కానీ, ప్రస్తుతం.. 8.25 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ చెల్లిస్తే చాలు. ఇలా మొత్తం కాల పరిమితిలో రూ.65,696 ఆదా చేసుకునేందుకు వెసులుబాటు ఏర్పడింది. ఇదే రూ.25 లక్షల మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే.. గతంలో రూ.21,696 ఈఎంఐ కట్టాల్సి ఉండగా.. తాజాగా రూ.21,302 పే చేస్తే సరిపోతుంది. ఇలా మొత్తమ్మీద రూ.94,545 సొమ్ము ఆదా అవనుంది. ఇంతే రూ.25 లక్షల మొత్తాన్ని 25 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే రూ.20,131 చొప్పున కాకుండా రూ.19,711 కట్టాల్సి ఉంటుంది. ఫలితంగా రూ.1,25,827 ఆదా అవుతుంది.ఇక 30 ఏళ్లకు రూ.19,223 ఈఎంఐ కట్టే రుణ గ్రహీతలు రూ.18,782 చొప్పున చెల్లించడం వల్ల రూ.1,58,822 మొత్తం తగ్గించబడుతుంది. రూ.50 లక్షల రుణానికి ప్రస్తుతం రూ.43,391 ఈఎంఐతో కట్టాల్సిన వారు.. తాజా తగ్గింపుతో రూ.42,603(8.25 శాతం వడ్డీ రేటు ప్రకారం) చొప్పున చెల్లిస్తూ 20 ఏళ్లకు రూ.1,89,091 ఆదా చేస్తారు. రూ.75 లక్షల రుణం తీసుకున్న వారు ప్రస్తుతం రూ.60,392 ఈఎంఐ ద్వారా చెల్లించేవారు తగ్గింపు తర్వాత రూ.59,134 పే చేయాల్సి ఉంటుంది. ఇలా వీరికి 25 ఏళ్లలో రూ.3,77,481 నగదు ఆదా అవుతుంది. రూ.1 కోటి రుణ గ్రహీతలు.. రూ.76,891 చొప్పున ప్రస్తుతం ఈఎంఐ ద్వారా చెల్లిస్తుండగా.. సవరించబోయే వడ్డీ రేట్ల ప్రకారం రూ.75,127 కట్టాల్సి ఉంటుంది. ఇలా వీరు 30 ఏళ్లలో రూ.6,35,287 సొమ్మును ఆదా చేసుకున్నట్టవుతుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ రేట్ లోన్ రుణాలు తీసుకున్న వారు వెంటనే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. అనగా 2019 అక్టోబర్ 01 తర్వాత బ్యాంకు నుంచి లోన్ పొందిన కస్టమర్లు. ఈ గృహ రుణాల్లో చాలా వరకూ రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. కాబట్టి ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు.. ఆయా బ్యాంకులు వెంటనే వడ్డీ రేట్లను సవరిస్తాయి. దీంతో హోమ్ లోన్లు తగ్గింపులు వెంటనే అమల్లోకి వస్తాయి.

## హైకోర్టుకు హైడ్ర కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

**హైదరాబాద్,డిసెంబర్5(వెలుతురు):**




హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

# సమస్య లేని డివిజన్ గా గోల్నాక డివిజన్ ను అభివృద్ధి చేస్తా

- కరప్షన్ లేని డివిజన్ గా గోల్నాక ...
- దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్




**బషీర్ బాగ్ వెలుతురు 5 డిసెంబర్ :**
గోల్నాక డివిజన్ లోని పెండింగ్ పనులు కమలానగర్ మెయిన్ రోడ్, వడ్డెర బస్తి మెయిన్ రోడ్డు, సుందర్ నగర్ బాసవర భవన్ మెయిన్ రోడ్డు, ఫాతిమా నగర్, మారుతి నగర్ భూలక్ష్మి అమ్మ టెంపుల్ రోడ్, అశోక్ నగర్ మెయిన్ రోడ్డు, రైల్వే ట్రాక్ నిమోలిగడ్డ, కదిర్బాగ్ Al -మెన్ స్కూల్ రోడ్, నెహ్రూ నగర్ మజీద్ మెయిన్ రోడ్, తులసి రామ్ నగర్ ( లంక) బ్యాలెన్స్ రోడ్ , కిషోర్ కుంజ్ స్కూల్ లైన్ జస్వాల్ గార్డెన్ మెయిన్ రోడ్డు, కృష్ణానగర్ అంబేద్కర్ స్టాచ్యూ కృష్ణ నగర్ పార్క్ రోడ్, సంజయ్ గాంధీ నగర్ టు టక్కి జైల్ నియర్ నిమోలిగడ్డ, సంబంధించి అదేవిధంగా వాటర్ వర్క్ సంబంధించినది కాదిర్బాగ్ ఇబ్రహీం మజీద్ లైన్ ఏరియాలో డ్రైనేజ్ సమస్య కొత్తగా డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు, చేయాలన్నారు శంకర్ నగర్ లో వర్ధమాన్ కిచెన్ ఆపోజిట్ డ్రైనేజ్ సమస్య కొత్తగా డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని, జస్వాల్ గార్డెన్ కమ్యూనిటీ హాల్ ఆపోజిట్ కొత్తగా డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కొన్ని బస్తీలలో మాన్యువల్ కవర్స్ లీక్ అవ్వడం వల్ల మంచినీటిలో పొల్యూషన్ రావడం జరుగుతుంది, ఆ సమస్యను పరిష్కరించాలని మరియు వీటికి సంబంధించిన ప్రపోజల్స్ని జోనల్ కమిషనర్ గారికి ఇవ్వడం జరిగింది, జిహెచ్ఎంసి కార్పొరేటర్ బడ్జెట్లో రూ.2cr, పనులు తొందరగా సాంక్షన్ ఇవ్వాలని జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కోరుతున్నాం అంబర్పేట డివిజన్ కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ం

# అంబర్పేట్ జిహెచ్ఎంసి గ్రౌండ్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**బషీర్ ర్బాగ్ వెలుతురు 5 డిసెంబర్ :**
అబిడ్స్ అంబర్పేట్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత గారి జన్మదిన వేడుకలు జిహెచ్ఎంసి అంబర్పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో Rp లు అందరు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి ఘనంగా జరిపారు ఈ సందర్భంగా రజిత మాట్లాడుతు మా వద్ద పనిచేసే ఆర్పీలు ప్రతి ఒక్కరు అనుకున్న టైంలో ఎంత పని ఒత్తిడి ఉన్న టైం కు పని చేసి చూపిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రావిటి చండికేశ్వరం అశోక్ శ్రీనివాస్ సుజాత స్వాతి స్రవంతి స్వాతి శాలిని లలిత బాలమణి శ్రీ వాణి శ్రావణి మంగమ్మ మంజుల సునీత వరలక్ష్మి జమున సుజాత అరుణ శైలజ సుమతి కల రామ దేవి రజిత కల్పన శ్రీదేవి సంజీవిని మొదలగువారు పాల్గొన్నారు

# హిమాయత్ నగర్ డివిజన్ లోనీ పలు ప్రాంతాల్లో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ వాటర్ పైపు లైన్ పనులను ప్రారంభించిన ఏమ్మెల్యే, కార్పొరేటర్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
శుక్రవారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి డివిజన్ లోనీ పలు ప్రాంతాల్లో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ వాటర్ పైప్లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయ డయాగ్నస్టిక్స్ లేన్, మల్లికార్జున్ నగర్ స్ట్రీట్ నెంబర్ 8, మరియు దత్త నగర్ లో సీసీ రోడ్ల మరియు బగ్గీ ఖానా లోని డ్రైనేజ్ వాటర్ పైప్ లైన్ కి వారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు డివిజన్లో దాదాపు కోటి 40 లక్షల పనులను ప్రారంభించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, అశోక్, యాదగిరి, ఎత్తిరాజ్, ప్రభాకర్, నయీమ్, రాజేంద్రప్రసాద్, గణేష్, మన్సూర్,Zaki, సోహెల్,అజార్, ఫారుక్, ఓం ప్రకాష్, గ్యాని,నందు, మల్లేష్, సర్ఫరాజ్, శ్రీనాథ్, అశ్విన్, అనీష్, ప్రియ రాజ్, పూర్ణచందర్, ప్రదీప్, రమేష్, బాలకృష్ణ, మహేష్,జ్యోతి రెడ్డి, మాధవి, సుజాత,హమీద్, పాషా, అఖిల్, హాసన్, అభిషేక్, జై క్రిష్ణ, మోసిన్, శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.





# రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానం చేసుకోవడం బాధాకరం

- సాయి ఈశ్వర చారి మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి
- ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలి.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటన అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.సాయి ఈశ్వర చారి చిత్రపటానికి అమరవీరుల స్థూపం వద్ద బీసీ ఐకాస ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలు హక్కుల కోసం ఉద్యమించాలి కానీ మనస్తాపం చెంది ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదన్నారు.యువత సమాజానికి ఎంతో అవసరమన్నారు.సాయి ఈశ్వర చారి మృతికి బిజెపి కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి.
ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ బిజెపిలు చేసిన హత్యే. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఎమ్మెల్యే , ఎంపీలు మీ పదవులకు రాజీనామా చేయాలి. సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య బంటు కవిత దోనేటి అశోక్ చిత్రం ఉమ ఈశ్వర చారి రమేష్ ప్రభంజన్ మధు నరేష్ రాంబాబు శ్రీనివాస్ లక్ష్మణ్ హరీష్ శివ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# నంది వనపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోరటి వెంకటేశం

- నంది వనపర్తి గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను
- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం



**యాచారం వెలుతురు డిసెంబర్ 5:**
యాచారం మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నంది వనపర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులునందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం బారి ఎత్తున్న ర్యాలీగా నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని నందివనపర్తి బి అర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశంతో నామినేషన్ నామినేషన్ వేయించారు సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వెంకటేశం మాట్లాడుతూ గత పదేండ్లలోబి అర్ ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనంలో పెద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరిస్తూ ప్రచారం చేస్తాను అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందే బి అర్ ఎస్ పార్టీ మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే అని ప్రజలకు గొప్పగా చెప్పుకొని ముందుకు సాగుతూ నాగెలుపే లక్ష్యంగా గడప గడపకు వెళ్ళి ప్రచారం చేస్తూ ప్రజలను కలుస్తాను అన్నారు నంది వనపర్తి గ్రామ ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా నుప్రజలకు ఎలాంటి లోటు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలోనందివనపర్తి పార్టీ పెద్దలు డాక్టర్ రాజు నాయక్ పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నర్సిరెడ్డి కంబాలపల్లి లక్ష్మికాంత్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఒంగురు రాజు ప్రధాన కార్యదర్శి యంజాల చందు పంది జయరాజ్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లోయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొర్రమోతీరాం నాయక్ నామినేషన్

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో లోయపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాంనాయక్



**మంచాల వెలుతురు డిసెంబర్ 5:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా లోయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున గ్రామంలో విధులు అన్ని తిరుగుతూ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా కొర్ర మోతీరాం నాయక్ తో నామినేషన్ వేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద ప్రజల కోసం ప్రవేశపె డుతున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలే నా గెలుపుకు శ్రీరామరక్ష అని అన్నారు నన్ను లోయపల్లి గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో లోయపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను అని అన్నారు ప్రజలందరూ నన్ను ఆదరించి నాకు ఓటేసి నన్ను గెలిపించగలరని మీడియా ద్వారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం డైరెక్టర్ ఎస్ వేణు గోపాలరావు మంచాల మాజీ ఎంపి పి కొర్ర శ్రీనివాస్ నాయక్ మాజీ స ర్పంచ్ మిద్దె శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగ్ జంగ య్యగౌడ్ దండేటికార్ రా మచందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు మాధగోని శివశంకర్ గౌడ్ చెరుకు గణేష్ గౌడ్ కావాలి ధనంజయ ముది రాజ్ దండేట్ కార్ మహేందర్ చెరుకు సత్యనారాయణగౌడ్ దోసపాటి దాసు గౌడ్ మిద్దె రమేష్ గౌడ్ మిద్దె నవీన్ గౌడ్ కొర్ర రాజు కొర్ర బాలు నాయక్ నూతనగంటి వెంక టేష్ మేఘవత్ మోహన్ నాయక్ మేఘవత్ శ్రీనునాయక్ తంథర్ పల్లి నరసింహగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆరుట్ల గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మానిపాటి శోభ కుమార్



**మంచాల వెలుతురు డిసెంబర్ 5:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శోభ కుమార్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామ ప్రజలునన్నుఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం పడతాను గ్రామంలో ఎలాంటి సమస్య ఎదురైనా సమస్యల పరిష్కారం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా నావంతు కృషి చేస్తాను అని అన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ ఒక సేవకురాలిగా ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ ముద్దు సికిందర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఇబ్రహీంపట్నం మార్కెట్ మాజీ డైరెక్టర్ జానీ పాషా బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పున్నం రాము నాయకులు గోగిరెడ్డి నరసింహారెడ్డి రావుల ఐలయ్య మంకు వినోద్ నూకం తులసి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ముకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్



**ఇబ్రహీంపట్నం వెలుతురు డిసెంబర్ 5:**
ఇబ్రహీంపట్నం మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ముకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీతరపున సర్పంచ్ అభ్యర్థిగానామినేషన్ వేసిన గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముకునూరు గ్రామ ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారి సహకారంతో గ్రామానికి నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తాను అని అన్నారు ఈ కార్యక్ర మంలో ముకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వనస్థలిపురంలో 'విభ - ది లేబుల్' సారీస్ ,జ్యూవెలరీ షోరూం ఘనంగా ప్రారంభం



**ఎల్బీనగర్, డిసెంబర్ 05 (వెలుతురు):**
వనస్థలిపురం డివిజన్లో కొత్తగా ప్రారంభించిన విభ – ది లేబుల్ సారీస్ అండ్ జ్యూవెలరీ షోరూం ను డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సాంప్రదాయ చీరలు, ఆధునిక డిజైన్ల ఆభరణాలు ఒకే చోట అందుబాటులోకి రావడం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తాండ్ర శంకర్ రెడ్డి, సుభాషిని, శ్రవణ్ కుమార్ రెడ్డి, సమత తెలిపారు. ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇలాంటి వ్యాపార కేంద్రాలు ప్రాంతీయ వాణిజ్య అభివృద్ధికి తోడ్పడతాయని, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాసపురం కాలనీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్, నాగార్జున కాలనీ మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ గంగి రెడ్డి, క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి, మల్లికార్జున్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, శ్రీనివాసపురం కాలనీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# సోమాజిగూడ రెస్టారెంట్‌లో స్వల్ప అగ్నిప్రమాదం

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
సోమాజిగూడ లోని శ్రీకన్య కంఫర్ట్ రెస్టారెంట్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెస్టారెంట్ కిచెన్ నుండి దట్టంగా పొగలు వెలువడ్డాయి. బిల్డింగ్ అయిదవ అంతస్తులో రెస్టారెంట్ ఉంది. భవనం నాలుగో అంతస్తులో ఉఖి జ్యూవెలర్స్ ఉంది. అయిదవ అంతస్తులో ఉన్న రెస్టారెంట్ నుండి పొగలు వెలువడ్డాయి. దీంతో అంతా భయాందోళనకు గురయ్యారు. ఉద్యోగులు, ఇతర పనులకు వెళ్లిన వారు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో అగ్నిప్రమాదం ఆందోళన కలిగించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ÷ర్, డిజార్డర్ సిబ్బంది చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి భవనం లోపల ఉన్న వారిని బయటికి తరలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్.



**చండూరు వెలుతురు డిసెంబర్ 05:**
ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ను ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గట్టుపల్ మండలం, తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## 3వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసిన జర్నలిస్ట్ పరుశురాం



**వెలుతురు, చారకొండ డిసెంబర్ 05 :**
నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం జేపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్టు మల్లెపాకుల పరుశురాం గురువారం నామినేషన్ దాఖలు చేశారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేస్తున్న పరుశురాం గ్రామంలోని ప్రజా సమస్యల పట్ల, ప్రజా అవసరాలు, సౌకర్యాలపై మంచి అవగాహన ఉంది. గ్రామ ప్రజలకు తమ వంతుగా సేవ చేయాలనే భావంతో, మంచి ఆలోచనతో వార్డు మెంబర్ అభ్యర్థి గా బరిలో ఉండను న్నట్లు ఆయన తెలి పారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తమ సం పూర్ణ పద్ధతి తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించన గొంగిడి మహేందర్ రెడ్డి



**మోటకొండూరు వెలుతురు డిసెంబర్ 5:**
శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు, అనంతరం మోటకొండూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డేబోయిన శ్రీలత కి నామినేషన్ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆరఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.లత నరసింహులు ను భారీ మెజారిటీ గెలిపించాలి

- పెద్ద కందుకూరు గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజలు



**పెద్ద కందుకూరు వెలుతురు డిసెంబర్ 5:**
ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే లత నరసింహులు గెలవాలని శుక్రవారం ప్రచారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ సీస మనోహర్ గౌడ్ గుజ్జ బలరాం నేత రమేష్ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ రాంపల్లి రజనీకాంత్ గౌడ్ గోర్ల నరేష్ నేత రాజు మహిళలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వంగపల్లి సర్పంచ్ అభ్యర్థి దొంత భారత్ ధనమ్మ కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్



**వంగపల్లి వెలుతురు డిసెంబర్ 5 :**
వంగపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి దొంత భారత్ ధనమ్మ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఏకగ్రీవం

- పార్టీలకతీత నిర్ణయం కాంగ్రెస్ అభ్యర్థికే సర్వసమ్మతి
- నారాయణపురం సర్పంచ్‌గా గొల్లమందల వెంకటేశ్వర్లు ఖరారు
- మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం



**కల్లూరు వెలుతురు డిసెంబర్ 05:**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. మండల పరిధిలో మూడో విడతలో జరగాల్సిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లమందల వెంకటేశ్వర్లు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ లేకుండానే ఫలితం తేలిపోయింది.

గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం
ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.

మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం
ఈ ఏకగ్రీవానికి మంత్రి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని ఏర్పరిచారు. దీంతో పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే దిశగా మార్గం సుగమమైంది.

మంత్రి పొంగులేటి అభినందనలు ప్రజల్లో హర్షం
ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం అభివృద్ధి పథంలో ఇది శుభ సూచికమని మంత్రి వ్యాఖ్యానించారు. స్వగ్రామం ఏకగ్రీవం కావడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరుస్తోంది.

## గెలుపే లక్ష్యంగా కొంపల్లి స్వతంత్ర అభ్యర్థి జీడిమెట్ల జ్యోతి రవీందర్





**మునుగోడు వెలుతురు డిసెంబర్ 05:**
ప్రచారంలో దూసుకెళ్తున్న స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి. మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి జీడిమెట్ల జ్యోతి రవీందర్ తూర్పుగూడెం, పడమట గూడెం లో ఇంటింటి ప్రచారం చేశారు. అక్కడి సమస్యల గురించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థి అయినా తమను ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తమ యొక్క లేడీస్ పర్స్ గుర్తుకే ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలను అభ్యర్థించారు.

## కోహీర్ మండలం బిలాల్‌పూర్‌లో బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

- కాంగ్రెస్, బీజేపీ నేతలకు గులాబీ కండువాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాణిక్ రావు...






**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ శక్తిని మరింతగా పెంచే విధంగా భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు పార్టీ మార్పు నిర్ణయం తీసుకుని బిఆర్ఎస్ లో అధికారికంగా చేరారు. మాజీ బడంపేట రాచయ్య స్వామి ఆలయ చైర్మన్ రాజు స్వామి (బీజేపీ), కాంగ్రెస్ నాయకులు భాస్కర్, తుల్జరామ్, నర్సింలు, సుధాకర్, రాజు, చిట్టి, లక్ష్మణ్, సాంసన్, స్వామి దాస్, నితీష్ కుమార్, రంజిత్, బాబు, నాగరాజు, పురుషోత్తం, ధనరాజ్, పోచప్ప, వేణు తదితరులు గులాబీ కండువా కప్పించుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ బిఆర్ఎస్ ప్రధాన నాయకులు చేరికలను సమన్వయం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులను సాదరంగా ఆహ్వానించారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని ఎమ్మెల్యే మాణిక్ రావు వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, మండల శక్తివృద్ధిలో అందరూ కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

# వైభవంగా పల్లకి సేవ పల్లకి సేవ

- ఆకట్టుకున్న నృత్యాలు
- స్వాగతం పలికిన మహిళ భక్తులు





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో శుక్రవారం ఉదయం దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం 11:20 నిమిషాలకు ప్రారంభమైన పల్లకి సేవ మధ్యాహ్నం 3 గంటల వరకు శోభాయాత్ర కొనసాగింది. బర్దిపూర్, పరిసరాల కు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి సేవకు స్వాగతం పలికారు. పల్లకి సేవకు దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భజన సంకీర్తనలు,మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్ కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.. శుక్రవారం 11 వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. కర్ణాటక బీదర్ కు చెందిన విద్యార్థులు నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్,బి, కృష్ణ ,కోట శ్రీనివాస్, దత్తు స్వామి, నాగన్న పాటిల్, కోట ఆశన్న, బోయిని ఎల్లన్న, వడ్ల సంగమేశ్వర్, న్యాల కాంతి దత్తు, తగు ఏర్పాట్లు చేశారు. వైదిక పాఠశాల విద్యార్థులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## చివరి రోజు నామినేషన్ల జోరు

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీరావుపేట గ్రామంలో చివరి రోజు నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు దారు కాంగ్రెస్ పింకీ దత్తురెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తులు కలిసి భారీగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలను కచ్చితంగా గ్రామస్తుల ఐక్యతతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అతని వెంట ఏసి సెల్ అధ్యక్షుడు గైని సాయిలు లీడర్స్ కిషన్ సంజీవరెడ్డి మల్లన్న,బుజ్జమ్ రాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సూర్యాపేట ప్రైవేటు పాఠశాలల కొత్త కమిటీ ఎన్నిక



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 05:**
సూర్యాపేట పట్టణ వ్యవహర్తల ఉమ్మడి సమావేశం గురువారం త్రివేణి హైస్కూల్ లో జరిగింది. ఈ సమావేశంలో ఇరు సంఘాల మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు సంఘటితమై ఓకే అసోసియేషన్ గా ఏర్పడి నూతన కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. కొత్తగా ఏర్పడిన 5 మెన్ కమిటీ సభ్యులుగా పి.హరి(త్రివేణి), ప్రకాష్ రెడ్డి (సిటీటాలెంట్), శ్రీనివాస్ నాయుడు (సిటీ సెంట్రల్), ఉపేందర్ రెడ్డి (ఎస్ఎంటి), బిక్షపతి (ఆల్ఫాబెట్జ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో అసోసియేషనకు చెందిన 52 మంది సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన 5 మెన్ కమిటీ సూర్యాపేట పట్టణ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, సంఘ పటిష్టతకు దిశా నిర్దేశం చేస్తుందని పలువురు వ్యవహర్తలు అభిప్రాయపడ్డారు.


## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- డీసీసీ జిల్లా నాయకులు నంద్యాల సోమిరెడ్డి



**సూర్యాపేట వెలుతురు డిసెంబర్ 05:**
చివేముల సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాలని డీసీసీ జిల్లా నాయకులు నంద్యాల సోమిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా అంతట సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసుకుందాం అన్నారు. నాడు నేడు ఏనాడైనా అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీనే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం సాధ్యం మన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చినన్నీ సంక్షేమ పథకాలు ఇవ్వడానికి ఏ ప్రభుత్వానికి కూడా ధైర్యం సరిపోలేదని పదేండ్లలో బీఆర్ఎస్ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేక పోయిందని విమర్శించరు. ఆ పార్టీ నాయకులు తమ సొంత అభివృద్ధి కోసం మాత్రమే పని చేశారని సోమిరెడ్డి గుర్తు చేశారు.

### బర్దిపూర్ దత్తాత్రేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లో దత్తాత్రేయ స్వామివారి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ ప్రవేశద్వారం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ దత్తగిరి ఆశ్రమ మహారాజు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల అధ్యక్షుడు హనుమంత్ రావు పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, సంగ్రామ్ పాటిల్, మారుతి, ఏఎంసి డైరెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మూడోదశ నామినేషన్లు

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రావారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. మూడో దశ నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఆఖరిరోజు నామినేషన్లు స్వీకరించారు.చివరి రోజు కావడంతో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల వరకే నామినేషన్లు స్వీకరించాల్సి ఉన్నా.. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో కేంద్రాలన్ని కిటకిటలాడాయి. గడువు లోను నామినేషన్ కేంద్రాలలోకి వచ్చిన అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి ఆలస్యంగానైనా నామినేషన్లను స్వీకరించారు దీంతో మూడో దశ ఆఖరిరోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. మూడో విడతలో మొత్తం182 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా 4 వేల159 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు. శనివారం మూడో దశ నామినేషన్ల పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 9న ఉపసంహరణ ఉంటుంది.

## శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఎన్నికలు పూర్తి

**- ఎంపల్లి పద్మారెడ్డి నాలుగోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక**





**కుషాయిగూడ, డిసెంబర్ 5 వెలుతురు:**
చర్లపల్లి డివిజన్‌కు చెందిన శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎంపల్లి పద్మారెడ్డి మరోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 3వ తేదీ బుధవారం ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ శుక్రవారం ముగిసింది. చివరి తేదీ వరకు ఇతర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో పద్మారెడ్డితో పాటు మొత్తం ప్యానెల్ పోటీ లేకుండా ఎన్నికైంది.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా కొండగళ్ల అశోక్, ఉపాధ్యక్షులుగా కాసుల సురేష్ గౌడ్, బత్తుల రాజిరెడ్డి, కోశాధికారిగా సరికొండ రమేష్ ఎన్నికయ్యారు. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముందు పూర్తి స్థాయి సంక్షేమ సంఘం కమిటీని ప్రకటిస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులను కాలనీవాసులు, మహిళలు, వాసవి శివ నగర్, నాగార్జున నగర్, ఇందిరానగర్, మధుర నగర్, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ వంటి పరిసర కాలనీల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై కృషిచేస్తా

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 వెలుతురు:**
జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల అందజేతయే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

## ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే ఫంక్షన్ లో పాల్గొన్న మేడ్చల్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 వెలుతురు:**
ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే వేడుకలకు ప్రిన్సిపల్ ఈశ్వర్ ఆహ్వానం మేరకు పాల్గొన్న మేడ్చల్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్టూడెంట్స్ కి దశ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్టూడెంట్స్ మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

## లైఫ్ లైన్ తులసి హాస్పిటల్‌లో అరుదైన నోటిద్వారా థైరాయిడ్ శస్త్రచికిత్స విజయవంతం





**కాప్రా డిసెంబర్ 5 వెలుతురు :**
కాప్రా సర్కిల్ కమలానగర్‌లోని లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు అరుదైన ఆధునిక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 60 ఏళ్ల వయస్సున్న వ్యక్తికి ఉన్న థైరాయిడ్ సమస్యను గుర్తించి, అవసరమైన అన్ని పరీక్షలు చేసిన అనంతరం ట్రాన్స్ ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడ్ – వెస్టిబ్యులర్ విధానం ద్వారా, నోటిద్వారానే శస్త్రచికిత్స చేశారు. ఈ పద్ధతిలో బయట ఎలాంటి కట్టు లేదా మచ్చలు లేకుండా శస్త్రచికిత్స జరుగడం ప్రత్యేకత. శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ కేవలం 24 గంటల్లోనే లేచి నడవడం ప్రారంభించడం వైద్య బృందాన్ని ఆనందపరిచింది. ఈస్ట్ హైదరాబాద్‌లో ఇలాంటి ఆపరేషన్ నిర్వహించిన తొలి ఆసుపత్రి తులసి హాస్పిటల్ కావడం గర్వకారణమని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్, చీఫ్ సర్జన్ డా. జె.ఎస్. రాజ్‌కుమార్ మాట్లాడుతూ "నోటిద్వారా థైరాయిడ్ ఆపరేషన్ చేసేందుకు అధునాతన నైపుణ్యం అవసరం. పేషెంట్‌కు బయట ఎటువంటి మచ్చలు రాకుండా, వేగంగా కోలుకునేలా చేయడం మా బృంద సమష్టి కృషికి నిదర్శనం" అని అన్నారు.ఈ శస్త్రచికిత్సలో డా. జె.ఎస్. రాజ్‌కుమార్‌తో పాటు డా. కల్నల్ కె.ఆర్. రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్, డా. భార్గవ పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడిన జీడిమెట్ల ట్రాఫిక్ సిబ్బంది సమయానికి స్పందించిన ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ మార్షల్ శివకుమార్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 వెలుతురు:**
సూరారం సిగ్నల్ వద్ద అస్వస్థతకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి, ఆసుపత్రికి తరలించిన ట్రాఫిక్ సిబ్బంది మానవత్వం, విధి నిర్వహణ ఒకేచోట కలిసిన అద్భుత ఘట్టం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం సిగ్నల్ వద్ద చోటుచేసుకుంది. రోడ్డుపై ఒక్కసారిగా స్పృహ కోల్పోయి పడిపోయిన ఓ వ్యక్తికి, ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ అద్భుతమైన ప్రథమ చికిత్స అందించి, సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రాణదాతగా నిలిచారు. ఘటన వివరాలు.. సూరారం సిగ్నల్ వద్ద రహీం అనే వ్యక్తి తీవ్రమైన ఒత్తిడితో (హార్ట్ స్ట్రోక్) కారణంగా ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కిందపడిపోయాడు. చుట్టుపక్కల జనం గుమిగూడినప్పటికీ, ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. వెంటనే అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మార్షల్ శివకుమార్ ఉరుములా స్పందించారు. రహీం పరిస్థితిని గుర్తించిన శివకుమార్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తను శిక్షణలో నేర్చుకున్న కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్)ను అత్యంత నైపుణ్యంతో అందించారు. కొన్ని నిమిషాలపాటు సీపీఆర్ చేయడంతో, రహీం మళ్లీ కొద్దిగా స్పృహలోకి వచ్చేందుకు ఆస్కారం కలిగింది. ఆ తరువాత, విలువైన






సమయాన్ని వృథా చేయకుండా, శివకుమార్ తన చేతులపై ఆ వ్యక్తిని ఎత్తుకుని సమీపంలోని మల్లారెడ్డి హాస్పిటల్‌కు పరుగులు తీశారు. ట్రాఫిక్ రద్దీని సైతం లెక్కచేయకుండా, వీలైనంత త్వరగా ఆసుపత్రికి చేర్చారు. సమయానికి ఆసుపత్రికి తీసుకొచ్చినందుకు వైద్యులు వెంటనే చికిత్స ప్రారంభించారు. "మరికొద్ది నిమిషాలు ఆలస్యమై ఉంటే పరిస్థితి విషమించేది. కానీ, ఈ మార్షల్ సమయానికి తీసుకొచ్చి ప్రాణాలు కాపాడారు," అని వైద్యులు ధృవీకరించారు. అభినందనల వెల్లువ రహీం ప్రాణాలను కాపాడినందుకు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది శివకుమార్‌ను మనస్ఫూర్తిగా అభినందించారు. డ్యూటీలో ఉంటూనే మానవత్వాన్ని చాటుకున్న శివకుమార్ చర్యను ఉన్నతాధికారులు మరియు స్థానికులు కొనియాడారు. ట్రాఫిక్ పోలీసులు కేవలం చలాన్లు రాయడమే కాదు, ప్రజల ప్రాణాలను కాపాడడంలో కూడా ముందుంటారని శివకుమార్ నిరూపించారు.

## సుబ్రహ్మణ్యస్వామి రచించిన శ్రీ ధర్మశాస్తా తంత్రం పుస్తకావిష్కరణ

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 వెలుతురు:**
సూరారం కాలని సంతోష్ నగర్ లోని నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠంలో గురువారం దత్త జయంతి పురస్కరించుకొని కీ? శే?స్వామి మధుసూదన సరస్వతి అనుగ్రహ ఆశీస్సులతో సుబ్రహ్మణ్యం స్వామి చే నూతనంగా రచించబడిన ధర్మశాస్తా తంత్రం పుస్తకాన్ని రచయిత మాతృమూర్తి భాగ్యలక్ష్మి చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు మరియు గురు స్వాములకు చాలావరకు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర తెలియకపోవడం వాస్తవమని, సినిమాలలో చూపించిన కథలనే వాస్తవాలుగా భక్తులు పరిగణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో సుబ్రహ్మణ్యస్వామి ఎన్నో సంవత్సరాలు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర పై పరిశోధనలు జరిపి ఎంతో సమాచారాన్ని సేకరించి ధర్మశాస్త్ర తంత్రం పేరుతో పుస్తకరూపంలో అయ్యప్ప స్వామి జన్మ రహస్యాన్ని భక్తులకు అందజేయడం ఆనందదాయకంగా ఉందన్నారు . ఈ పుస్తకాన్ని ప్రతి సన్నిధానంలో అయ్యప్ప స్వామి భక్తుడు మాల ధారణ సమయంలో తప్పక పారాయణం చేయాల్సిన ఆవశ్యకత



ఎంతైనా ఉందని ఆయన సూచించారు. పుస్తక రచయిత సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర సేకరించడానికి తానెంతో కాలం కృషి చేశానని, కేరళలో పలు ప్రాంతాలు పర్యటించి సమాచారం సేకరించినట్టు తెలిపారు, ఆ కృషి ఫలితమే ఈనాడు పుస్తకావిష్కరణ జరిగిందని అన్నారు, భవిష్యత్తులో అయ్యప్ప స్వామికి సంబంధించిన మరింత సమాచారాన్ని భక్తులకు చేరవేసే ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు. ఇందులో సాంభశివరావు గురుస్వామి ఆధ్వర్యంలో జ్యోతి స్వరూప భజనమండలి వారు ఆలపించిన భక్తిగీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బిక్షలో అయ్యప్ప స్వాములు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్, గణేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉపేందర్, ప్రభాకర్, చంద్రశేఖర్, గడ్డం గోవర్ధన్, కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి, నర్సింహమూర్తి, సూర్యకళ, సూర్య సుందరి, సాయిపుష్పల, విశ్వశ్రీ నాగేంద్రశర్మ, వెంకటరమణ, కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

## ఏఎస్‌రావు నగర్‌లో జోయ్ అలుకాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ప్రారంభం

**- డిసెంబర్ 5 నుంచి 21 వరకు ప్రత్యేక ప్రదర్శన**

**ఏఎస్‌రావు నగర్, డిసెంబర్ 5 వెలుతురు :**
ప్రపంచ ప్రఖ్యాత నగల బ్రాండ్ జోయ్ అలుకాస్ తెలంగాణను మంత్ర ముగ్ధులను చేయడానికి సిద్ధమైంది. డిసెంబర్ 5 నుంచి ఏఎస్‌రావు నగర్‌లోని తమ ఐకానిక్ షోరూమ్‌లో లి'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'లిను ఘనంగా నిర్వహిస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శనలో వజ్రాల ఆభరణాల్లో హస్తకళ, చక్కదనం, సృజనాత్మకత పరిపూర్ణంగా ప్రతిబింబించనున్నాయి.ఈ ప్రదర్శనలో విలాసవంతమైన పెళ్లి నగల నుంచీ ఆధునిక దైనందిన మణిహారాల వరకుసాంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేసే అద్భుత డిజైన్లు సందర్శకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ప్రతి ఆభరణం ప్రత్యేకంగా రూపొందించబడిన సృజనాత్మక కళాఖండమే. ప్రదర్శన కాలంలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ డిజైన్లు వినియోగదారులకు అరుదైన అవకాశాన్ని అందిస్తున్నాయి. ఈ సందర్భంగా జోయ్ అలుకాస్ చైర్మన్ డాక్టర్ జోయాలుకాస్ మాట్లాడుతూ "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు, డిజైన్లలో పరిపూర్ణత పట్ల మా కట్టుబాటుకు



చిహ్నం. పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రత్యేక ప్రదర్శన అందం, వ్యక్తిత్వం, నైపుణ్యాన్ని ప్రతిబింబించే అద్భుత డిజైన్లను పరిచయం చేస్తుంది" అని తెలిపారు.ప్రదర్శన సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్ర ఆభరణాలు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుకు ఉచిత బంగారు నాణెం బహుమతిగా అందజేయబడుతుంది. ఇది షాపింగ్ అనుభవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చనుంది. డిసెంబర్ 21, 2025 వరకు కొనసాగనున్న ఈ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోలో సందర్శకులు అత్యుత్తమ వజ్రాల ప్రపంచాన్ని అనుభవించవచ్చు. ప్రతి ఆభరణం లగ్జరీ, మరియు కాలాతీత




అందాన్ని ప్రతిబింబించే కథను చెబుతూ ఆకట్టుకుంటుంది.

## జహీరాబాద్ కేవీకేలో ఘనంగా 12వ ప్రపంచ మట్టి దినోత్సవం

**- భూమి ఆరోగ్యం...మన ఆరోగ్యం**

**- 24,128 నమూనాల భూసార పరీక్షలు...**

**జహీరాబాద్, వెలుతురు డిసెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని డి డి యస్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో 12వ ప్రపంచ మట్టి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భూమి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తుచేశారు. కార్యక్రమానికి కేవీకే సిబ్బంది, శిక్షణ విద్యార్థులు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన కేవీకే సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. సి. వరప్రసాద్ మాట్లాడుతూ, డి.డి.యస్ కేవీకే స్థాపన నుంచీ ఇప్పటిదాకా 24,128 మట్టి నమూనాలను పరీక్షించగా, వాటిలో 23,710 భూసారా పరీక్ష కార్డులను రైతులకు అందజేశామని వివరించారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష చేయించుకుని, ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేస్తే భూమి ఆరోగ్యం, దిగుబడులు రెండూ మెరుగవుతాయని సూచించారు. విస్తరణ శాస్త్రవేత్త డా. పి. సాయిప్రియాంక మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేల ఆరోగ్యం ప్రాధాన్యతను రైతులతో పాటు సాధారణ ప్రజలకు చాటిచెప్పే వేదికగానే మట్టి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భూసారా నిపుణులు ఈ. స్వామి మాట్లాడుతూ ప్రపంచ నేల దినోత్సవ ఆవిర్భావ చరిత్రను వివరించారు. 2002లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ఈ దినోత్సవాన్ని ప్రతిపాదించగా, 2013లో ఎఫ్ఏఓ సమావేశంలో ఆమోదం పొందిందని, 2014 డిసెంబర్ 5న మొదటి అధికారిక







ప్రపంచ మట్టి దినోత్సవాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం "ఆరోగ్యమైన నగరాలకు – ఆరోగ్యమైన నేలలు" అన్న థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. యన్. స్నేహలత మాట్లాడుతూ నేలలో ఉన్న సూక్ష్మజీవుల ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. జీవ ఎరువులు - NPK, మెటారైజియం, ట్రైకోడెర్మా, బావేరియా పాత్రను వివరించారు. ఇవి భూమి ఆరోగ్యం, పంట రక్షణలో కీలకమని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త జి. శైలజ కల్పతారు పద్ధతిలో సాగు గురించి వివరించారు. ఈ విధానం భూసారాన్ని నిలబెడుతుందని, రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తుందని తెలిపారు. సేద్యశాస్త్రవేత్త వి. రమేష్ మాట్లాడుతూ మల్చింగ్, పంట మార్పిడి వంటి పద్ధతులు మట్టిలో సేంద్రియ పదార్థాలను పెంచి భూసారాన్ని కాపాడుతాయని చెప్పారు.దగృహవిజ్ఞాన శాస్త్రవేత్త యం. హేమలత మాట్లాడుతూ నేల ఆరోగ్యం బలంగా ఉంటేనే పంటలలో పౌష్టిక విలువలు పెరుగుతాయని, అది మన ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని గుర్తుచేశారు. పశు సంరక్షణ శాస్త్రవేత్త డా. కైలాష్ మాట్లాడుతూ భూమి ఆరోగ్యం మెరుగుపరచాలంటే పశుసంపద పెంపుదల కీలకమని, పశు ఎరువులు భూమి సారాన్ని పెంచుతాయని వివరించారు. రైతు మల్లేష్ మాట్లాడుతూ తాను సేంద్రీయ పద్ధతులు అనుసరించి పంటలను సాగుచేస్తూ, మెరుగైన దిగుబడులు సాధిస్తున్నానని, తన భూమిలో సేంద్రీయ కార్బన్ కూడా పెరిగిందని అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు భూసారా పరీక్ష కార్డులు, జీవ ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేవీకే సిబ్బంది, శిక్షణార్థులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖదీర్ సేట్ కుటుంబాన్ని పరామర్శించిన సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని జహీరాబాద్ ముంబై ట్రాన్స్పోర్ట్ యజమాని ఖదీర్ సేట్ భార్య, కాంగ్రెస్ నాయకుడు ముజాహిద్ సేట్ తల్లి మరణించిన విషయం తెలిసి, తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి చేరుకున్నారు. ఈ దుఃఖసమయంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబసభ్యులు ధైర్యాన్ని కోల్పోకూడదని సూచించారు. ఖదీర్ సేట్ కుటుంబానికి సానుభూతి తెలియజేసిన వారిలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావీద్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జహీర్ అరబ్బీ, నరేష్, బబ్లూ, నిజాం, ముస్తఫా, మోహీన్, ముజ్జఫర్ తదితరులు యున్నారు.

## నాలుగో సారి నామినేషన్ మంచితనానికి మారుపేరు పరమేష్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలో సర్పంచ్ గా రెండుసార్లు వరుసగా విజయం సాధించడం కష్టం కానీ నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో కుమ్మరి పరమేష్ వరుసగా మూడుసార్లు సర్పంచ్ గా గెలిచి ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడుగా ఉంటూ,నాలుగోసారి నామినేషన్ దాఖలు చేశారు.గ్రామంలోని తన మద్దతుదాలతో కలిసి శుక్రవారం భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కుమ్మరి పరమేష్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా గ్రామ ప్రజలతో మమేకమై కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, వారికి బాసటగా నిలిచానన్నారు.ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచానని నాలుగోసారి కూడా నన్ను ఖచ్చితంగా భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రజా సేవకుడు నాయకుడైతే ప్రజల మనిషి బాయిని శ్రీనివాస్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- ప్రజా సేవకుడే నాయకుడైతే ప్రజలకు ఎటువంటి కష్టాలు కలగవని సత్యగామ సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం రెండవ సెట్టు నామినేషన్ భారీ ర్యాలీతో తన మద్దతుదారులతో కలిసి వేశారు. మాట్లాడుతూ తను సర్పంచ్ గా గ్రామస్తులు గెలిపించినట్లైతే గ్రామాభివృద్ధికి కట్టుబడి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ముఖ్యంగా యువతకు వివిధ కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందేలా సౌకర్యాలు గ్రామంలోనే కల్పిస్తానన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పటుతోపాటు మహిళలకు వృత్తి విద్య కోర్సులను ఏర్పాటు చేయడంతో పాటు కుట్టు,అల్లికల శిక్షణ కేంద్రాన్ని సత్యగామ గ్రామంలో ఏర్పాటు చేస్తానన్నారు. నారాయణఖేడ్ నుండి సత్యగామ గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిస్థాయిలో చెడిపోయిందని ఇందుకు ఎమ్మెల్యే,ఎంపీ సపోర్ట్ తో నూతనంగా రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో లీడర్లు గ్రామంలో ఏ అభివృద్ధి పనులు చేశారో ప్రజలు నిర్ధారించుకొని ఎవరు గెలిస్తే ఊరు బాగుపడుతుందోనని ఆలోచించి తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## చివరి రోజు నామినేషన్ల జోరు




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీరావుపేట గ్రామంలో చివరి రోజు నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోశెట్టి జ్యోతి భూపాల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమె జీవ శాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గ్రామస్తులు చదువుకున్న తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు గోపాల్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా గోస్కే జయశ్రీ





**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గోస్కే జయశ్రీ తన మద్దతు దాలతో కలిసి శుక్రవారం భారీ ర్యాలితో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఆమె వెంట గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

### - మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

**గజ్వెల్,డిసెంబర్5( వెలుతురు):**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్



ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

## బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న అక్కసు


### - బస్ డ్రైవర్‌పై దాడికి బైకర్ యత్నం

**వేములవాడ,డిసెంబర్5( వెలుతురు):**
ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ కారు డ్రైవర్ తనకు సైడ్ ఇవ్వలేదన్న కారణంతో తండ్రి వయసున్న ఆర్టీసీ డ్రైవర్ పై దారుణంగా దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ కారు డ్రైవర్ తీరుపై ప్రజలు మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదుతో ఆ కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఘటన మరవకముందే మళ్లీ ఇదే జిల్లాలో తన బైకుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి యత్నించాడు ఓ వ్యక్తి. మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ కండక్టర్ పై దాడికి యత్నించాడు ఆ వ్యక్తి.వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద మూర్తి రెడ్డి అనే వ్యక్తి తన బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న చిన్న కారణంతో మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్‌లపై దుర్భాషలాడుతూ దాడికి దిగేందుకు ప్రయత్నించాడు. ప్రయాణికుల ముందే బూతులు తిడుతూ నానా హంగామా సృష్టించాడు. ఘటన సమయంలో డ్రైవర్ తో పాటు స్థానికులు వీడియోలు రికార్డ్ చేయగా అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి, వీడియోలను ఆధారంగా తీసుకొని చర్యలకు సిద్ధమయ్యారు. డ్రైవర్లు, కండక్టర్ల భద్రతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కూడా కోరుతున్నారు. గత 15 రోజుల క్రితం ఇదే జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన మరవకముందే మరోక ఘటన చోటు చేసుకోవడంతో ఆర్టీసీ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలను అతిక్రమిస్తూ, ప్రజలను భద్రంగా గమ్యస్థానాలకు చేర్చే తమపై వరుస దాడులు జరగడం ఆందోళన కలిగిస్తుందని ఆర్టీసీ సిబ్బంది వాపోతున్నారు.

## టెర్రస్‌పై గంజాయి మొక్కల పెంపకం

### - ఇద్దరు బీహారీలను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
టెర్రస్‌పై గంజాయి పెంచుతున్న ఇద్దరు బీహారీ వాసులను పోలీసులు అరెస్ట్ చేశారు. మలక్ పేట్ గంజ్ మిషన్ మార్కెట్లో ఒక భవనం టెర్రస్ పై బీహార్ కి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి మొక్కలను పెంచుతూ శుక్రవారం హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి పట్టుబడ్డారు. మహబూబ్ మాన్షన్ మార్కెట్ భవనంలో కింద మొత్తం మార్కెట్ షాపులుగా ఉన్నాయి. పైన టెర్రస్ లో బీహార్ కు చెందినటువంటి లవకుశ, బీమ్లేష్ అనే ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. టెర్రస్ పై గత ఆరు నెలలుగా గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని ఏపుగా పెరిగిన అనంతరం గంజాయిగా మార్చి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. టెర్రస్ పై గంజాయి మొక్కలు పెంచుతున్నారనే సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది కలిసి టెర్రస్ పై దాడి నిర్వహించారు.ఈ దాడిలో మూడు నుంచి 6




మీటర్ల ఎత్తులో పెరిగినటువంటి ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలతో పాటు 55 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్‌ఫోన్‌లతో నిందితులను అరెస్ట్ చేశారు. ఈ గంజాయి చెట్ల నుంచి సుమారు 10 కిలో కేజీల గంజాయి దిగుబడిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అంచనాలు వేశారు. నిందితులను గంజాయి మొక్కలను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

## ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపులు

### - శంషాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
హైదరాబాద్‌కు వచ్చే విమానాలే లక్ష్యంగా వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తోన్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి.




ఈ క్రమంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈకే526 విమానం దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వస్తోంది. ఈ క్రమంలో విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌పోర్టులో ఆ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దింపారు. ఆ తర్వాత విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. కాగా.. గురువారం కూడా హైదరాబాద్‌కు వచ్చే విమానాలు లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానాన్ని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేసి.. తనిఖీలు చేశారు. షార్జా నుంచి హైదరాబాద్ వస్తున్న మరో విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఈ క్రమంలో దాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

## లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అన్నలదేశి రుక్మిణి



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అన్నలదేశి రుక్మిణి శుక్రవారం తన మద్దతుదారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో లింగాపూర్ గ్రామస్తులు తనను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని చెప్పారు. ఆమె వెంట గ్రామస్తులు భారీ సంఖ్యలో ఉన్నారు.

### మంత్రి దామోదర రాజనర్సింహా ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు



**పటాన్ చెరు వెలుతురు డిసెంబర్ 05:**
తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమం, శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ పుట్టిన రోజు సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దామన్న ను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది.

## సర్పంచ్ అభ్యర్థిగా పొన్న రవి



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేరు మండలం పరిధిలోని రాపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పొన్న రవి తన మద్దతు దాలతో కలిసి శుక్రవారం భారీ ర్యాలితో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కోకాపేటలో మరికొంత భూమి వేలం

### - ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకుపలికిన ధర

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**




కోకాపేట భూములు భూములకు ఉన్న డిమాండ్ ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా లేదు. వేలంలో హెచ్ఎండిఎకు కోట్లు కురిపిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.151 కోట్లు పలికి రికార్డు సృష్టించిన భూములు.. నాలుగో విడతలో కూడా భారీగా అమ్ముడుపోయాయి. శుక్రవారం కోకాపేట గోల్డెన్ మైల్ లోని 1.98 ఎకరాలకు ఈ వేలం వేశారు అధికారులు. వేలంలో ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకు దక్కించుకుంది ప్రైవేట్ ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ సంస్థ. 1.98 ఎకరాలకు వేలంగా వేయగా.. రూ.154 కోట్లు పొందించినట్లు ప్రకటించింది. ఈసారి నాలుగు విడతల్లో విడతల్లో కోకాపేట లో 29 ఎకరాలకు 3,862 కోట్ల రూపాయలు పొందింది.

## మద్యం కేసులో నిందితుల బెయిల పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,డిసెంబర్5( వెలుతురు):**
మద్యం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిందితులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం.. ఇటీవల తీర్పు రిజర్వ్ చేసింది. ఇవాళ బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడు విజయవాడ జిల్లా జైల్లో, బాలాజీ, నవీన్‌లు గుంటూరు జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# కార్మిక నాయకుడి నుంచి దేశ నిర్మాత వరకు..
# బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ కు నివాళి ..




**అర్జున్ రాం మేఘ్వాల్**


*ఆధునిక మానవ సమాజ గమనానికి నిర్దేశం చేసిన ప్రగతిశీల పథగామి, అసాధారణ ప్రభావశాలి బాబా సాహెబ్ డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 70వ మహాపరినిర్వాణ దినం నేడు. న్యాయ కోవిదుడిగా, ఆర్థికవేత్తగా, తాత్వికుడిగా, సంస్కర్తగా.. అన్నింటికీ మించి దేశ నిర్మాతగా ఆయన అవిశ్రాంత కృషి ఆధునిక భారత్‌కు పునాదులు వేసింది. రాజ్యాంగాన్ని రూపుదిద్దడం మాత్రమే కాదు... ప్రతి పౌరుడూ గౌరవాన్నీ, సమాన అవకాశాలనూ పొందే సమ్మిళిత, సాధికారత కలిగిన దేశ నిర్మాణం కోసం ఓ ప్రణాళికను ఆయన అందించారు. ఈ ప్రాథమిక విలువల నుంచి స్ఫూర్తిని పొందిన మోదీ ప్రభుత్వం.. సంక్షేమాన్నీ, సుపరిపాలననూ ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలను చేపట్టింది.*

భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2025 నవంబరు 27న పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహావిష్కరణను ప్రపంచమంతా వీక్షించింది. అంతర్జాతీయ ప్రముఖులంతా హాజరవగా, ఆ విగ్రహం ఓ భారతీయ నాయకుడికి నివాళిగా మాత్రమే కాదు.. విశ్వజనీన న్యాయానికి ప్రతీకగా నిలిచింది. ఆ ఫలకంపై 'భారత రాజ్యాంగ నిర్మాత' అని రాసి ఉంది. అయితే చట్టాలను రూపొందించడమే కాకుండా, దేశాన్ని సమగ్రంగా తీర్చిదిద్దిన మహనీయుడి ఘనతకు ఈ పదాలు పూర్తిగా అద్దం పట్టలేకపోతున్నాయి.

బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జీవితాంతం న్యాయ పోరాటాలను ముందుండి నడిపారు. కార్మికుల హక్కులు, వారి సంక్షేమం కోసం పోరాడారు. రౌండ్ టేబుల్ సమావేశంలో అణగారిన వర్గాల ప్రతినిధిగా వారి తరఫున గొంతెత్తారు. జీవన భృతి అందించాలని, పని పరిస్థితి గౌరవప్రదంగా ఉండాలని, పీడకులైన భూస్వాముల నుంచి రైతులకు విముక్తి కలిగించాలని, అణగారిన వర్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సామాజిక దురాచారాలను నిర్మూలించాలని గట్టిగా వాదించారు. శ్రామికులు, అణగారిన వర్గాల బాధలను ఆయన స్వయంగా చూశారు. బొంబాయిలో నగర అభివృద్ధి విభాగానికి చెందిన ఒకే గది ఉన్న అద్దె గృహాల్లో పదేళ్లకు పైగా ఆయన మిల్లు కార్మికులతో కలిసి నివసించారు. అక్కడ ఆధునిక సౌకర్యాలేం లేవు. ప్రతీ అంతస్తులో ఒక టాయిలెట్ మాత్రమే ఉండేది. అన్ని పనుల కోసమూ ఒకే కుళాయి ఉండేది. ఈ పరిస్థితులు శ్రామికుల జీవనంపై ఆయనకు ప్రత్యక్షానుభవాన్నిచ్చాయి. ఆయన ప్రజలను సమీకరించి.. భూమిలేని వారు, పేద కౌలుదారులు, రైతులు, కార్మికుల కోసం ఓ సమగ్ర కార్యక్రమంతో 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (ఐఎల్‌పీ)ని స్థాపించారు. 1937 సెప్టెంబర్ 17న బొంబాయి అసెంబ్లీ పూనా సమావేశంలో.. కొంకణ్ ప్రాంతంలోని ఖోతీ భూ యాజమాన్య వ్యవస్థ రద్దు కోసం ఓ బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. 1938లో బొంబాయిలోని కౌన్సిల్ హాలు వరకు చేపట్టిన రైతుల మార్చ్‌కు నాయకత్వం వహించారు. రైతులు, కార్మికులు, భూమిలేని పేదల అభిమాన నాయకుడిగా నిలిచారు. వ్యవసాయ కౌలుదారుల బానిసత్వాన్ని అంతం చేయడానికి బిల్లును ప్రవేశపెట్టిన మొదటి భారతీయ శాసనసభ్యుడు ఆయన. కార్మికుల సమ్మె హక్కును పరిమితం చేసిన పారిశ్రామిక వివాదాల బిల్లు – 1937ను కూడా అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు.

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ప్రపంచ వ్యవస్థ అనిశ్చితిలో ఉన్న వేళ.. వైస్రాయ్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక వర్గ సభ్యుడిగా ఉన్న అంబేద్కర్ దేశ కార్మికులకు మార్గనిర్దేశం చేశారు. ఆర్థిక వ్యవస్థల్లో విప్లవాత్మక మార్పులతోపాటు పరిశ్రమలు విస్తరించడంతో పారిశ్రామికవేత్తలకు సంపదను కూడగట్టుకునే అవకాశాలొచ్చాయి. కానీ శ్రామికులకు మాత్రం న్యాయబద్ధమైన వాటా దక్కలేదు. ప్రభుత్వ కార్మిక విధానానికి పునాది వేసిన డాక్టర్ అంబేద్కర్.. కార్మిక సంక్షేమం కోసం పలు కీలక చర్యలను ప్రవేశపెట్టారు. సంక్లిష్టమైన కార్మిక సమస్యలను సమర్థంగా పరిష్కరించి ఉద్యోగులూ, యాజమాన్యాలూ ఇద్దరి గౌరవాన్ని పొందారు.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికలుగా కార్మికులకు 'మెరుగైన జీవన పరిస్థితి' కల్పించాలని.. 1943లో బొంబాయి నుంచి ఆలిండియా రేడియోలో చేసిన ప్రసంగంలో డాక్టర్ అంబేద్కర్ కోరారు. కార్మికులను సామాజిక భద్రత పరిధిలోకి తేవడానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. యుద్ధ గాయాల (పరిహార బీమా) బిల్లు, మిల్లుల్లో అనేక మరణాలకు కారణమైన భద్రతా ప్రమాణాల తనిఖీ సమస్యను పరిష్కరించే ఇండియన్ బాయిలర్స్ (సవరణ) బిల్లు– 1943, భారత గనులు– కార్మిక సంఘాల సవరణ బిల్లులు, గని కార్మికులకు ప్రసూతి ప్రయోజన సవరణ, బొగ్గు గనుల భద్రత (నిల్వ) సవరణ, కార్మికుల పరిహార సవరణ సహా కీలక కార్మిక చట్టాల ద్వారా ఆయన చిరస్థాయిలో నిలిచే సేవలందించారు.

1943 డిసెంబరు 9న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ధన్‌బాద్ బొగ్గు క్షేత్రాలను సందర్శించారు. అక్కడ 400 అడుగుల భూగర్భానికి వెళ్లి కార్యకలాపాలను, కార్మికుల స్థితిగతులను పరిశీలించారు. ఈ పర్యటన ఫలితంగా 1944 జనవరిలో బొగ్గు గని కార్మిక సంక్షేమ ఉత్తర్వు వెలువడింది. కార్మికుల సంక్షేమం కోసం ఒక నిధిని ఇది ఏర్పాటు చేసింది. వెలికితీసిన బొగ్గుపై పన్నును రెట్టింపు చేసి, గని కార్మికులకు మెరుగైన ఆరోగ్యం, భద్రతా చర్యలను అందించడం ద్వారా.. ఆయన ఈ నిధిని బలోపేతం చేశారు. 1943 నవంబరు 8న ఆయన భారత కార్మిక సంఘాల (సవరణ) బిల్లును కూడా ప్రవేశపెట్టారు. దీని ప్రకారం యాజమాన్యాలు కార్మిక సంఘాలను గుర్తించాల్సి ఉంటుంది.

1944 ఫిబ్రవరి 8న.. బొగ్గు గనుల్లో భూగర్భంలో మహిళలు పనిచేయడంపై నిషేధాన్ని ఎత్తివేసే అంశంపై శాసనసభలో చర్చ సందర్భంగా.. "ఏ పరిశ్రమలోనైనా లింగ వివక్ష లేకుండా సమాన పనికి సమాన వేతనమన్న సూత్రాన్ని పాటించడం ఇదే మొదటిసారి అనుకుంటాను" అని డాక్టర్ అంబేద్కర్ వ్యాఖ్యానించారు. దేశంలో ఇదో చారిత్రక ఘట్టం. గని కార్మికుల కోసం ప్రసూతి ప్రయోజన (సవరణ) బిల్లు– 1943 ద్వారా.. ప్రసూతి ప్రయోజనాలను బలోపేతం చేయడంతోపాటు పనులకు గైర్హాజరీ సమస్యను పరిష్కరించారు. 1945లో ఈ చట్టాన్ని మరోసారి సవరించి, ప్రసవానికి ముందు పది వారాల పాటు మహిళలు భూగర్భంలో పనులు చేయకుండా నిషేధం విధించారు. అలాగే, 14 వారాల ప్రసూతి సెలవులను కల్పించారు (గర్భధారణకు ముందు పది వారాలు, అనంతరం నాలుగు వారాలు).

1945 నవంబరు 26న న్యూఢిల్లీలో జరిగిన భారత కార్మిక మహాసభలో ప్రసంగిస్తూ.. కార్మిక వ్యవస్థ పట్ల ప్రభుత్వం తన బాధ్యతలను సమీక్షించుకుని భారతీయ కార్మిక ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచేలా చట్టాలు చేయాలని కోరారు. ప్రగతిశీల కార్మిక సంక్షేమ చట్టం ఆవశ్యకతను స్పష్టం చేస్తూ, ఆయన ఇలా అన్నారు:

"కార్మిక చట్టాల కోసం తగిన నియమావళిని రూపొందించేందుకు బ్రిటిష్ వారికి వందేళ్లు పట్టిందన్న కారణాన్ని చూపుతూ.. మనకు భారత్‌లోనూ దానికి వందేళ్ల సమయం పడుతుందనడానికి వీల్లేదని కార్మికులు కచ్చితంగా చెప్పవచ్చు. ఇతర దేశాల తప్పులను ఎంత బాగా అనుకరించవచ్చో తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే చరిత్రను చదవకూడదు. వారు చేసిన తప్పులను తెలుసుకుని, వాటిని ఎలా నివారించవచ్చో తెలుసుకోవడం కోసమే మనం చరిత్రను అధ్యయనం చేయాలి. ఎల్లవేళలా చరిత్ర ఉదాహరణ కాబోదు. చాలా సార్లు అదొక హెచ్చరికగానూ ఉంటుంది".

మరుసటి రోజు అదే సభలో.. ఫ్యాక్టరీల్లో పని గంటలను వారానికి 48 గంటలకు తగ్గించే చట్టాన్ని, పరిశ్రమల్లో క్యాంటీన్ల ఏర్పాటును చట్టబద్ధం చేయడాన్ని, కార్మికుల పరిహార చట్టం– 1934కు సవరణలను ఆయన ప్రతిపాదించారు. కనీస వేతనాల కోసం చట్టాలు, భారత కార్మిక సంఘాల చట్టం– 1926 సవరణ కోసం ప్రణాళికల ముసాయిదాను కూడా ఆయన ప్రకటించారు. పని సమయాన్ని వారానికి 48 గంటలకు తగ్గిస్తూ, అదనపు పనివేళలకు చెల్లింపులను నిర్ణయిస్తూ, వేతనంతో కూడిన సెలవులను అందిస్తూ... ఫ్యాక్టరీల (సవరణ) బిల్లును 1946 ఫిబ్రవరి 21న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రవేశపెట్టారు. సెలెక్ట్ కమిటీ సమీక్ష అనంతరం, 1946 ఏప్రిలు 4న అంబేద్కర్ ప్రతిపాదించిన ఈ కీలక చట్టం ఆమోదం పొందింది.

మైకా గని పరిశ్రమలో సంక్షేమ కార్యకలాపాల కోసం నిధి ఏర్పాటు కోసం ఆయన ప్రవేశపెట్టిన 'మైకా గని కార్మికుల సంక్షేమ నిధి బిల్లు' 1946 ఏప్రిల్ 15న ఆమోదం పొందింది. పనిగంటలు, వేతన సమస్యలు సహా బాలలు, మహిళా కార్మికులకు సదుపాయాలు, పని పరిస్థితులను ఇది మెరుగుపరిచింది. యాజమాన్యాలు %–% కార్మికుల సమాన ప్రాతినిధ్యంతో సలహా కమిటీలు, బోర్డులను ప్రతిపాదిస్తూ.. 1946 ఏప్రిల్ 11న కనీస వేతనాల బిల్లును కూడా డాక్టర్ అంబేద్కర్ ప్రవేశపెట్టారు. అనంతరం 1948 ఫిబ్రవరి 9న ఈ బిల్లు చట్టంగా అమలైంది.

ఉత్పత్తి సాధనాలన్నింటినీ నియంత్రించే మార్క్స్ నిరంకుశ విధానాన్ని తిరస్కరిస్తూ.. కమ్యూనిస్టుల నేతృత్వంలోని కార్మికోద్యమాన్ని డాక్టర్ అంబేద్కర్ వ్యతిరేకించారు. ప్రైవేటు ఆస్తిని రద్దు చేయడం పేదరికాన్నీ, బాధలనూ రూపుమాపుతుందన్న మార్క్స్ అభిప్రాయంతో ఆయన విభేదించారు. 'బుద్ధుడా లేదా కార్ల్‌మార్క్సా' అనే వ్యాసంలో ఆయన ఇలా రాశారు:

"తమ విలువైన లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇతర విలువైన లక్ష్యాలను నాశనం చేయలేదని కమ్యూనిస్టులు చెప్పగలరా? వారు ప్రైవేటు ఆస్తిని ధ్వంసం చేశారు. ఇదే తమ విలువైన లక్ష్యం అని భావిస్తే.. దానిని సాధించే ప్రక్రియలో వేరే విలువైన లక్ష్యాన్ని నాశనం చేయలేదని కమ్యూనిస్టులు చెప్పగలరా? వారు తమ లక్ష్యాన్ని సాధించడానికి ఎంత మందిని చంపేశారు? మనిషి ప్రాణానికి విలువ లేదా? యజమాని ప్రాణం తీయకుండా వాళ్ళు ఆస్తిని తీసుకోలేకపోయారా?".

రాజ్యాంగ రూపకల్పన సమయంలో కార్మిక అంశాన్ని డాక్టర్ అంబేద్కర్ ఉమ్మడి జాబితాలో చేర్చారు. దీంతో చట్టాలు ఒకే రీతిలో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా రూపొందించడం సాధ్యపడుతుంది. ఆయన దూరదృష్టితో వ్యవహరించి వెట్టిచాకిరీ వ్యవస్థను తొలగించారు. అది చట్టవిరుద్ధమని రాజ్యాంగంలో ప్రకటించారు.

'సంస్కరణ, ఆచరణ, పరివర్తన'... దీనినే మంత్రప్రదంగా నిర్దేశించుకుని, డాక్టర్ అంబేద్కర్ విలువల నుంచి ప్రేరణ పొంది నాలుగు సమగ్ర కార్మిక చట్టాలను ప్రభుత్వం అమలు చేసింది. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత– సంక్షేమం, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం– పని పరిస్థితులపై వీటిని రూపొందించింది. అందరికీ సామాజిక భద్రతను అందించడం, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉత్పాదకతను పెంచడం, ఉద్యోగ కల్పన, 2047 నాటికి వికసిత భారత్‌ను సాకారం చేసే దిశగా భారత ఆర్థిక వృద్ధిని శక్తిమంతం చేయడం ఈ సంస్కరణల లక్ష్యం. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్ యోజన అసంఘటిత కార్మికులకు వృద్ధాప్యంలో రక్షణను అందిస్తోంది. అలాగే ప్రసూతి సవరణ చట్టం– 2017 ప్రకారం ప్రసూతి సెలవులు 12 నుంచి 26 వారాలకు పెరిగాయి. దీని ప్రకారం శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు కూడా తప్పనిసరి.

'శ్రమయేవ జయతే'... ఇదే ఎల్లవేళలా మనకు స్ఫూర్తి. దేశ పురోగతి కోసం శ్రమించిన అసంఖ్యాక కార్మికులను గౌరవించుకుంటున్నాం. డాక్టర్ అంబేద్కర్ మహాపరినిర్వాణ దినం నేడు. జాతి నిర్మాత అయిన ఆ మహనీయుడి ఆశయాన్నీ, కార్యాచరణనూ గుర్తు చేసుకునేందుకు ఇది సరైన తరుణం. ఆయన ఆదర్శాలు మనకు మార్గనిర్దేశం చేస్తూ వెలుగులు ప్రసరిస్తాయి. 2047 నాటికి వికసిత భారత్‌ను సాకారం చేసుకునే దిశగా మనకు స్ఫూర్తినిస్తాయి.


*వ్యాసకర్త కేంద్ర న్యాయ (స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి*


# దావోస్ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

**- వార్ రూమ్‌ను సందర్శించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్లోబల్ సమిట్‌ను దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు స్థాయిలో నిర్వహించాలని సీఎం చెప్పారు. ప్రజాభవన్‌లో గ్లోబల్ సమిట్ వార్ రూమ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించి.. ఏర్పాట్లపై సమీక్షించారు. తెలంగాణ దీర్ఘకాలిక భవిష్యత్ లక్ష్యాలు, ప్రపంచంతో పోటీ పడే సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా విజన్ డాక్యుమెంట్‌కు తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం చెప్పారు. విజన్ డాక్యుమెంట్‌ను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచి.. పారదర్శకతకు, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ సామర్థ్యం, ఆకాంక్ష, వ్యూహాత్మక ప్రాధాన్యతలను ప్రతిపాదించేలా సదస్సు ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

# అమెరికాలో అగ్నిప్రమాదం

**- ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి**

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
అమెరికాలోని బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. బర్మింగ్‌హామ్ లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో పదిమంది తెలుగు విద్యార్థులు నివసిస్తున్నట్లు సమాచారం. హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఉక్కిరిబిక్కిరైనా విద్యార్థులు.. అపార్ట్‌మెంట్‌లో ఫైర్ ప్రారంభమైన కాసేపటిలోనే ఘాటైన పొగ వెలువడడంతో విద్యార్థులు శ్వాస తీసుకోలేక భయంతో కేకలు వేశారు. ప్రాణ భయంతో వణికిపోయారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.లోపల చిక్కుకుపోయిన 13 మంది విద్యార్థులను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొని వచ్చారు. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో ఉడుముల సహజ రెడ్డి, కూకట్ పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు సమాచారం. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో
# అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం....

**- పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం**

**- కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ**

**- పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్.**

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 05:**
కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు. స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత....**

**36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి..**

ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష్ఠ, సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు. వృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు.పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్ట్స్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వాములలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.



# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్పూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్టాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

### నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట- పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### పోటీపరీక్షలకు సిద్ధం కండి

నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్ అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపొడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

# కేసీఆర్ ఇకదూరమేనా



**హైదరాబాద్, డిసెంబర్ 5, ( వెలుతురు)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా పార్టీని పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలోనూ ఆయన బయటకు రాలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల విషయంలోనూ ఆయన ఎలాంటి అడుగు వేయలేదు. కనీసం మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల ఇన్ ఛార్జులను పిలిచి కూడా ఒక సమావేశాన్ని కూడా కేసీఆర్ ఏర్పాటు చేయలేదు. తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అయినా కేసీఆర్ మాత్రం కనీసం ఎన్నికల విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోకపోవడం ఇప్పుడు పార్టీలోనే చర్చనీయాంశంగా మారింది. ఇంకా కేసీఆర్ ఓటమి నుంచి తేరుకోలేకపోతున్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్నికలు జరిగి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్ ను కూడా నిర్వహిస్తుంది. గ్రామస్థాయిలో సమరం ప్రారంభమయిన నేపథ్యంలో గులాబీ బాస్ మౌనం దేనికి సంకేతం అన్నది అర్థం కాకుండా ఉంది. పంచాయతీ ఎన్నికలు అంటే పార్టీ రహితంగా జరిగేవే కావచ్చు. పార్టీ గుర్తులు లేకపోయినప్పటికీ గ్రామాల్లో ఖచ్చితంగా ఆ యా పార్టీలకు సంబంధించిన వ్యక్తులే పోటీలో ఉంటారు. ఖచ్చితంగా పరోక్షంగా పార్టీ అభ్యర్థిగానే చూసి ప్రజలు ఓట్లు వేస్తారు. పంచాయతీ ఎన్నికలకు ఆయన ప్రచారం చేయకపోవచ్చు. కనీసం ప్రకటన కూడా కేసీఆర్ నుంచి రాకపోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై స్పందించడానికి కూడా కేసీఆర్ బయటకు రావడం లేదు. మరొకవైపు కల్వకుంట్ల కుటుంబలో చీలిక వచ్చింది. ఆయన కుమార్తె తెలంగాణ జాగృతి తరుపున రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టారు. మరొకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ తిరుగుతున్నారు. మరొకవైపు మేనల్లుడు మాజీ మంత్రి హరీశ్ రావు కూడా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ గులాబీ బాస్ గా కేసీఆర్ కనీసం ఫామ్ హౌస్ నుంచిబయటకు రాకపోవడం, నియోజకవర్గాల్లో నేతలకు దిశానిర్దేశం చేయడానికి ఉత్సాహం చూపకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. ఆయన మరికొంత కాలం బయటకు రారని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ, కీలక సమయాల్లో రాకపోతే ఎలా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. మరి కేసీఆర్ ఇప్పటికైనా స్పందిస్తారా? లేదా? అన్నది చూడాలి.

# తూకంలో తేడాలు... భగ్గుమంటున్న అన్నదాతలు



**హైదరాబాద్, డిసెంబర్ 5, ( వెలుతురు)**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని చెప్తున్న మరోవైపు అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిస్తామని భరోసా ఇచ్చిన కార్యాచరణ లో మాత్రం అమలు చేయడం లేదు. సకాలంలో రైతుల ధాన్యానికి తూకం జరగకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని ఎండలో ఆరబోసాం.. తూకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యానికి సకాలంలో తూకం జరుగకకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబోసుకొని కూర్చున్నా ధాన్యానికి తూకం వేయడం లేదు. స్థానిక సింగిల్ విండో అధికారులు ఏమాత్రం పట్టనట్టు వివరిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని రైతులు బోరుమంటున్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చింది కానీ సకాలంలో రైతుల ధాన్యానికి తూకం వేయడం లేదు. అధికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారే కానీ రైతుల పరిస్థితిని పట్టించుకోవడంలేదని వారు మండి పడుతున్నారు. తాడ్వాయి మండలంలోని నందివాడ, కృష్ణాజివాడి, బ్రాహ్మణపల్లి, తాడ్వాయి గ్రామాల్లో రైతులు కల్లాల్లో దాన్యాన్ని ఆరబోసి తూకం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అధికారులు సకాలంలో స్పందించి వెంటనే తూకం వేయాలని రైతులు కోరుతున్నారు. తమ ధాన్యాన్ని ఆరబోసుకొని తూకం కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు వచ్చి తమ ధాన్యానికి తూకం వేస్తారని ఆరాటపడుతున్నారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో అధికారులు తూకం వేసిన ధాన్యాన్ని తరలించడం లేదు. దీంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళలో ధాన్యం వద్దకు వెళ్లి అక్కడే పడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని తూకం వేసి ఇక్కడి నుంచి తీసుకువెళ్లాలని రైతులు కోరుతున్నారు. అధికారులు ధాన్యానికి తూకం వేసిన తీసుకువెళ్లడం లేదు. తూకం వేసి ఎనిమిది రోజులు అవుతుంది. దాన్యాన్ని ఇక్కడి నుంచి తీసుకువెళ్లడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే ధాన్యాన్ని ఇక్కడి నుంచి తరలించాలి.

# భార్య గెలుపు కోసం భర్త పాదయాత్ర

**మహబూబాబాద్ డిసెంబర్ 5, ( వెలుతురు)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లైన్‌అండాకు చెందిన తావూ నాయక్ గత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి 56 ఓట్ల తేడాతో ఓటమి చెందాడు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో తన భార్య పుష్పను సర్పంచ్గా బరిలో దింపాడు. గ్రామస్తులు ఎక్కువ మంది ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లారు. దీంతో తన భార్య గెలుపుకోసం ఓటర్లను కలిసేందుకు గ్రామం నుంచి పాదయాత్రగా బుధవారం హైదరాబాద్ బయలుదేరాడు. గ్రామా నికి చెందిన 450 మంది ఓటర్లు హైదరాబాద్ కు వలస పోగా.. వారిని ఓటు అభ్యర్థిం చడానికి గూడూరు శివాలయంలో పూజ చేసి నడక ప్రారంభిం చాడు. పాదయాత్ర నర్సంపేట మీదుగా సాగుతోంది..

# పుతిన్‌కు రాష్ట్రపతి విందు

**- ఆహ్వానం అందని కాంగ్రెస్**

**- అనూహ్యంగా శశిథరూర్‌కు ఆహ్వానం**

**న్యూఢిల్లీ,డిసెంబర్5( వెలుతురు):**

రెండ్రోజుల భారత్ పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందు ఇవ్వనున్న క్రమంలో కాంగ్రెస్‌కు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కానీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి కానీ ఆహ్వానం దక్కలేదు. అయితే ఇందుకు భిన్నంగా ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌కు మాత్రం ఆహ్వానం లభించింది. పార్టీ లైన్స్‌కు భిన్నంగా శశిథరూర్ ఇటీవల బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కాంగ్రెస్ వర్గాల్లో విమర్శలు వెలువడుతున్న క్రమంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. పుతిన్‌కు రాష్ట్రపతి ఇస్తున్న విందుకోసం ఖర్గే, రాహుల్‌కు అహ్వానం అందలేదని కాంగ్రెస్ వర్గాలు ధ్రువీకరించాయి.



కీలక దౌత్య ప్రముఖులు హాజరయ్యే కార్యక్రమంలో తమ నేతలకు ఆహ్వానం లేకపోవడంపై ఆ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై శశిథరూర్ స్పందిస్తూ, తనకు అందిన ఆహ్వానాన్ని గౌరవిస్తానని, ఏ ప్రాతిపదికపై విపక్ష నేతను ఆహ్వానించలేదో తనకు తెలియదని అన్నారు. కాగా, శశిథరూర్‌కు దౌత్య వవహారాల్లో అనుభవం ఉన్నందున ఆయనను ఆహ్వానితుల జాబితాలో చేర్చి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే శశిథరూర్ గతంలో ఐక్యరాజ్యసమితి అండర్ సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించడం, రష్యా అధికారులతో అనుబంధం కారణంగా ఆయనను విందుకు ఆహ్వానించి ఉండొచ్చని తెలుస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వెళ్లిన ఎంపీల బృందంలో థరూర్ కూడా ఉన్నారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు చేస్తుండడంతో సొంత పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి. అయితే, గతంలో ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా విధులు నిర్వర్తించిన థరూర్‌కు రష్యా అధికారులతో అనుబంధం ఉండడంతోనే ఈ విందుకు ఆహ్వానం అంది ఉండవచ్చని తెలుస్తోంది.

# శ్రీ తేజకు అల్లు ఏం చేశాడో తెలుసా

**హైదరాబాద్, డిసెంబర్ 5, ( వెలుతురు)**

అదో యాక్సిడెంట్.. కావాలని చేసింది కాదు.. జరిగిన ఘోరానికి ఆయన అసలు బాధ్యుడు కాదు.. అయినా ఆయన్నే టార్గెట్ చేశారు. ప్రాణం పోయిందని.. ఒక ప్రాణం ఊపిరిపై ఉందని ఆడిపోసుకున్నారు.. అయినా ఆ హీరో పడ్డాడు. ఆ కుటుంబానికి జీవితంలో చూడనంత , అందుకోలేనంత సాయం చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇ శ్రీతేజ్ ను బతికించాడు. అయినా ఇప్పటికీ ఆ అపనిందలు అల్లు అర్జున్ మోస్తూనే ఉన్నాడు. శ్రీతేజ్ కుటుంబానికి ఎంతో చేసినా చెప్పుకోలేని స్థితిలో బన్నీ ఉన్నాడు. కానీ కొన్ని వక్రమీడియాలు మాత్రం బన్నీని టార్గెట్ చేసి శ్రీతేజ్ ను పావుగా వాడుతూ ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నాయి. బన్నీ ఆ కుటుంబానికి ఎంత చేశాడన్నది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. ఆ నిజాన్ని బయటపెట్టడం లేదు. కొంతకాలంగా సోషల్ మీడియాలో హీరోల మీద, ముఖ్యంగా అల్లు అర్జున్ మీద జరుగుతున్న నిరాధారమైన, ద్వేషపూరిత ప్రచారం చూస్తే చాలా బాధ కలుగుతోంది. ఒక విషయాన్ని గురించి పూర్తి నిజాలు తెలుసుకోకుండా కేవలం హీరోల మధ్య 'ఫ్యాన్ వార్స్' కోసం ఇంత చీప్‌గా, నెగటివ్‌గా ప్రచారం చేయడం వల్ల ఎవరికి ఏమీ ఒరగదు. కనీసం ఇలాంటి సున్నితమైన



విషయాల్లోనైనా సంయమనం పాటిద్దాం. ఇప్పుడు అల్లు అర్జున్ %-% శ్రీతేజ్ అంశం మరోసారి వార్తల్లో నిలుస్తోంది.. కొందరు కావాలనే అసత్య సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ అల్లు అర్జున్‌పై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ, నిజంగా అక్కడ ఏం జరిగింది, శ్రీతేజ్ కోసం అల్లు అర్జున్ ఎంత చేశారు అనే వాస్తవాలను ఒకసారి పరిశీలిద్దాంతొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ చికిత్స కోసం అల్లు అర్జున్ ఇప్పటివరకు దాదాపు ? 3.25 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో ? 1.5 కోట్లు శ్రీతేజ్ భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఉన్నాయి. దీనిపై ఇప్పటివరకు వచ్చిన ? 17 లక్షల వడ్డీని కూడా బ్యాంక్ శ్రీతేజ్ తండ్రికి అందజేసింది. పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ ఖర్చులు ? 75 లక్షల దాకా అల్లు అర్జున్ స్వయంగా చెల్లించారు. చికిత్స తర్వాత శ్రీతేజ్ కోసం అయ్యే రిహాబిలిటేషన్ ఖర్చు కూడా తామే భరిస్తామని అల్లు అర్జున్ బృందం చెప్పింది. అయితే దీనికి దిల్ రాజు గారు మధ్యవర్తిగా ఉండి, "ఆ బాధ్యత నేను చూసుకుంటాను" అని చెప్పినట్లు తెలుస్తోంది. ఇంత మొత్తం ఖర్చు పెట్టి, ఒక బాధిత కుటుంబానికి అండగా నిలబడి, భవిష్యత్తు కోసం కూడా ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తిని, కేవలం ద్వేషంతో, అభూత కల్పనలతో విమర్శించడం ఎంతవరకు సమంజసం?ఒక వ్యక్తి ఇంత పెద్ద మనసుతో సహాయం చేసిన తరువాత కూడా ఇక వదిలేస్తారా? అని ప్రశ్నించడం చాలా దురదృష్టకరం. అసలు ఆ సహాయం చేయాలనే బాధ్యత లేకపోయినా, మానవత్వంతో ముందుకు వచ్చి ఇంత చేసిన తరువాత కూడా వారిపై విమర్శలు చేయడం, నెగటివ్ ప్రచారం చేయడం దారుణం. ఫ్యాన్ వార్స్ ఎంతవరకైనా పర్వాలేదు.. కానీ మానవత్వం, నిజ జీవితంలో జరిగిన సహాయం వంటి విషయాల్లో కూడా తప్పుడు సమాచారాన్ని షేర్ చేయకుండా ఉండటం ఉత్తమం. హీరోల పట్ల ఉండే ద్వేషాన్ని పక్కన పెట్టి, వాస్తవాలను గ్రహించాలి. ఇటువంటి ప్రచారాలు ఆపేసి, నిజమైన సమాచారాన్ని మాత్రమే పంచుదాం.


# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

## త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.






# జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన




ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.




# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.

# అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్

అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్ లో అఖండ 2 కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయించారు.చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు ఈ వారం దొరకవు. ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' మరియు 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి. ఇప్పుడు ఆ స్క్రీన్స్ లో కొన్ని షోస్ అయిన తిరిగి అఖండ 2 కు కేటాయించడం అనేది డిస్టిబ్యూటర్స్ కు కష్టతరమైన పని అవుతుంది. అక్కడి డిస్ట్రిబ్యూటర్స్ సజావుగా విడుదల చేయాలనుకుంటే సినిమాను ఒక వారం వాయిదా వేయాలి. వారికీ అదే బెస్ట్ ఛాయిస్ గా కనిపిస్తోంది. ఒకేవేళ ఓవర్సీస్ ను కాదని ఇండియా వారీగా రిలీజ్ చేస్తారా అంటే అది అసలు జరగని పని. సో ఇప్పుడు మేకర్స్ కు ఉన్న బెస్ట్ డేట్ అంటే డిసెంబర్ 12. ఆ డేట్ మిస్ అయితే డిసెంబర్ 19 నుండి 'అవతార్: ÷ర్ అండ్ యాష్' థియేటర్లలోకి వస్తుంది. అప్పుడు అఖండ 2కి ఓవరీస్స్ లో తగిన స్క్రీన్‌లను పొందడం పంపిణీదారులకు కష్టమైన పని అవుతుంది.



# పుష్ప-2 విడుదలకు ఏడాది

## ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్

## విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు. 'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# సైక్ సిద్దార్థ నుంచి సాంగ్ విడుదల

శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్ రాయగా.. జెస్సీ గిఫ్ట్ ఆలపించారు.



## పలు రోజుల్లో వీఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**- రద్దీ దృష్ట్యా టీటీడీ కీలక నిర్ణయం**



**తిరుమల,డిసెంబర్5( వెలుతురు):**
తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై చర్చ చేద్దామా?

**- వైసిపి అధినేత జగన్‌కు భాను ప్రకాశ్ రెడ్డి సవాల్**



**తిరుపతి,డిసెంబర్5( వెలుతురు):**
కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సవాల్ చేశారు. శ్రీవారి ఆలయంలో జరిగిన వ్యవహారంపై జగన్ ఎగతాళిగా ఎలా మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భానుప్రకాశ్ రెడ్డి గట్టిగా సమాధానం ఇచ్చారు. మీ దేవుడు విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని వెనుకేసుకురావడం జగన్‌కు తగదని చెప్పుకొచ్చారు. శుక్రవారం తిరుపతి వేదికగా భానుప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామితో తాము రాజకీయం చేయడం లేదని... వైసీపీ ప్రభుత్వంలోనే దేవుడును రాజకీయంగా వాడుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి విచారణలో దర్యాప్తు జరుగుతోందని.. అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వామి వారికి నిత్యం భక్తులు దర్శనం తర్వాత కానుకలు సమర్పిస్తారని తెలిపారు. పరకామణి గురించి జగన్ చులకనగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. శ్రీవారి ఖజానాలో దొంగతనం జరిగితే చిన్న చోరీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. హిందువుల మనసు గాయపడే విధంగా జగన్ మాట్లాడారని భానుప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ తర్వాత జరిగిన పరిణామంలో జగన్‌కు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. ఇక నుంచి దొంగతనాలు చేసిన వారు కూడా ఆయన వద్దకు పోతే రాజీ చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రజా నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడుతారా అని ÷ర్ అయ్యారు. జగన్‌కు ఇందులో వాటా ఉండబట్టే రాజీ జరిగిందని అర్థమవుతోందని ఆరోపించారు. దేవుడును అడ్డం పెట్టుకునే రాజకీయాలు తాము చేయమని స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి గోపూజ చేస్తారని చెబుతున్నారని.. మరీ కల్తీ నెయ్యి వాడినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని అన్నారు. పోలీస్ అధికారులకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

**- పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా**

**- వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**నెల్లూరు,డిసెంబర్5( వెలుతురు):**
జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

**- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం**


**- ఎపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం**



**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ పక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

# ఐదురుగు విద్యార్థుల మృతి

**- శోకసంద్రంలో కుటుంబాలు**



**పల్నాడు,డిసెంబర్5 ( వెలుతురు):**
చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థులు కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాలలో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

## మరో బాలుడిపై వీధికుక్క దాడి

**హైదరాబాద్,డిసెంబర్5( వెలుతురు):**
హైదరాబాద్‌లో మరో బాలుడిపై వీధి కుక్కలు దాడికి తెగబడ్డాయి. యూసుఫ్‌గూడ పరిధిలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మాన్విత్ నందన్ అనే రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడికి దిగింది. చిన్నారి చేతిని కరిచే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న బాలుడి తాత అప్రమత్తమై కర్రతో కొట్టడంతో వీధికుక్క అక్కడి నుంచి వెళ్లిపోయింది. అనంతరం గాయాలపాలైన బాలుడిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, వీధికుక్కల విజృంభణపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో వీధి కుక్కల దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com